4575

సమాలోచన



జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక

వ్యవస్థాపక సంపాదకులు . విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి.

సంపుటము 14 రాజమహేంద్రవరము 16- 0-1991, 1-11-1991 సంచికలు 20, 21

-. ఈ సంచికలో రచయితలు . -

1. శ్రీ [illegible]న్యాల సూర్యనారాయణమూర్తి
2. శ్రీ కపిలవాయి లింగమూర్తి
3. శ్రీ ముదిగొండ ఈశ్వరచరణ్
4. డా॥ జి. యస్. భాస్కరరావు
5. శ్రీ చిర్రావూరి శ్రీరామశర్మ
6. డా॥ మిరియాల రామకృష్ణ
7. డా॥ టి. బాలసుబ్బయ్య

1, 16 తేదీలలో ప్రచురింపబడును.

సంవత్సర చందా రు 20_00 6 మాసములకు రు 12_00 విడి ప్రతి రు 2_00

— సంపాదకుని మాట —

తెలుగుభాషలో నానాటికి వస్తున్న మార్పులు సాహితీవేత్తలు రచయితలు గమనిస్తూనే ఉన్నారు. ఒకప్పుడు తీయదనంలోని మధుర త్వాన్ని, భాషాప్రయోగాల్లో సొగసును పంచిపెట్టిన భాష సంస్కార ణాల పేరుతో దుర్గంధాన్ని వెదజల్లే రీతిగా మార్పు చెందడం భాషా ప్రియులకు భరించలేనిది.

వాడుక భాష పేరుతో వికృతమైన ప్రయోగాలు, సందర్భం తెలియకుండా పదప్రయోగాలు, జనాకర్షణపేరుతో పచ్చి బూతు మాటలు ఈ భాష కుత్తుక నుత్తరిస్తున్నాయి. ఈమధ్య వార్తా ప్రసారాలలోకూడా అనౌచిత్యమైన పదప్రయోగాలు ఉంటున్నాయి. ఇక చలనచిత్రాలలో వచ్చే భాషకి భాష్యం చెప్పడం వేరే అవసరం లేదు. కుటుంబసమేతంగా చూడలేని దృశ్యాలేకాదు, వినడానికి సిగ్గు పడే సంభాషణలుకూడా కోకొల్లలు.

మేధావులు కమిటీలలో ఉండికూడా ఇటువంటివి ఎలా ఒప్పు కుంటున్నారని ఆశ్చర్యం కలుగకమానదు.

వాడుక భాషను ప్రోత్సహించడానికి గ్రాంథిక భాషను హింసించడం తగదు. తెలుగు భాషను ఎలా పడితే అలా వాడుకో వచ్చు అనే తేలిక భావం అంతకన్నా తగదు. ఇది సమాజశ్రేయస్సుకు హానికరంకూడా. ఆలోచించగలిగినవారికి ఇంతకన్నా సూచనలివ్వడం అవసరం లేదు. ఆలోచించలేని, ఆలోచించము అన్నవారికి చెప్పినా ప్రయోజనమూ లేదు.

—సంపాదకుడు

★ సమాలోచన ★

* జాతీయ సాంస్కృతిక పక్షపత్రిక *

వ్యవస్థాపక సంపాదకులు విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి

Retired Telugu Lecturer, V T. J. College, Rajahmundry.

సంస్కృత నాటక సాహితి–2

ప్రబోధ చంద్రోదయం

—శ్రీ జోశ్యుల సూర్యనారాయణమూర్తి

సంస్కృత నాటక ప్రపంచంలో ధర్మ ప్రచార ప్రయోజనంతో కొన్ని నాటకాలు వచ్చాయి. ఈ పద్ధతి ఇతర దేశాలలోనూ ఉంది. క్రీ. శ. పదకొండవ శతాబ్దంలో కీర్తివర్మ సభలో విద్యాపీఠాన్నధిష్ఠించిన పరమహంస శ్రీకృష్ణమిశ్ర యతీంద్రుడు అద్వైత సిద్ధాంతానుగుణంగా "ప్రబోధ చంద్రోదయ" మనే నాటకం రచించాడు. తరువాత 11వ శతాబ్దంలో "సంకల్ప సూర్యోదయ" మనే విశిష్టాద్వైత సిద్ధాంతానుగుణమైన నాటకం శ్రీమద్వేంకటనాథుడు రచించాడు. అనంతరం "ఉభయగ్రాహక రాహూదయ" మనే ఒక నాటకం ఒకానొక మాధ్వుడు రచించాడట. అది అముద్రితం. 'చైతన్య చంద్రోదయ' మనే మరొక నాటకం వంగదేశపు చైతన్యమతానువిద్ధంగా కవికర్ణపూరుడనే కవిచేత 1525వ సంవత్సరంలో రచింపబడిందని తెలుస్తోంది. ఇటువంటి నాటకాలకి మార్గదర్శకం ప్రబోధ చంద్రోదయమే. తరువాత వచ్చినవి ప్రసిద్ధి పొందలేదు. పండితలోకంలో ప్రబోధచంద్రోదయ మిప్పటికీ తన విశిష్టతని నిరూపించుకొంటూనే ఉంది.

గ్రంథ సంశోధనకర్త పణశీకర లక్ష్మణ తనూజుడైన వాసుదేవశర్మ ప్రస్తావనలో వ్రాసిన మాటలిలా ఉన్నాయి

"ఈ ప్రబోధచంద్రోదయ మనే నాటకం శాంతరసప్రధానమైనప్పటికీ ఉపసర్జనీభూత (అంగభూత) శృంగారాద్యఖిల రససమాశ్లిష్టమూ, ధీరోదాత్త నాయకమూ, ఉద్ధతోపనాయకమూ, సంధిపంచక, ఉపసంధి, చతుష్షష్ట్యంగ, విష్కంభాదిపంచక, భారత్యాదిరీతి, పరిభాషా, పతాకాస్థాన వృత్త్యాద్యుచితాద్యఖిల నాట్యగుణ విలాసమండితమూ అయినప్పటికీ, ఆమూలాంతమూ అధ్యాత్మ విషయ విద్యాప్రతిఘాతి నానాపాఖండి మతోచ్ఛేదకారి సిద్ధాంతాల నావిష్కరిస్తూ ఉభయప్రధానంగా ధరామండలంలో సాటిలేనిదిగా ఉంది."

ఈ నాటక రచనకు రెండు హేతువులు చెబుతున్నారు. (1) కృష్ణమిశ్రుడికి చాలమంది శిష్యులున్నారు. వారిలో ఒకడికి వేదాంతం బోధపడటంలేదు. అతనికి వేదాంతం బోధించటానికి సాధనంగా నాటక ప్రక్రియ నాశ్రయించి కృష్ణమిశ్రుడీ నాటకం కల్పించాడు. కావ్యం కంటె నాటకానికి ప్రదర్శనయోగ్యత కూడ ఉండటంచేత ఇందులో సులభ గ్రహణాని కనుకూలత ఉంటుంది కదా! (2) మహారాజైన కీర్తివర్మకి అద్వైతం దురవగాహమైంది. అప్పుడే యతీంద్రుడీ నాటకం రచించి ప్రదర్శింపజేశాడు. దానితో రాజు మనస్సులో అద్వైతాభిరుచి కలిగింది. అని,

"జీవనంలో అలవరచుకోదగిన సద్గుణాలు, త్యజించదగిన దుర్గుణాలు ఈ నాటకంలో ప్రదర్శింపబడి జగద్గురువు, మన సత్త్వశాస్త్రవేత్త అయిన కృష్ణమిశ్రుని చేత ఉపదేశించేందుకు ప్రయత్నం చేయబడింది" అనే విషయం ప్రశంసనీయం. అందుచేతనే ఈ నాటకంలో పాత్రలు– వివేక, సంతోష, మహామోహ, అహంకారాదులు పురుషులూ, శాంతి, శ్రద్ధా, మైత్రీ, కరుణాదులు స్త్రీలూ, కనిపిస్తున్నారు. ధర్మాధర్మ సంఘర్షణ కథావస్తువు. ప్రసిద్ధ మహాభారతకథాసామ్యం కనిపిస్తోంది. వివేకాదులు కామక్రోధా

ధుల్ని జయించారు. భాగవతంలో ఉన్న పురంజనోపాఖ్యానం దీనికి ప్రేరకమని కొందరి భావన. సాధారణంగా నాటకంలో శృంగార వీర రసాలలో ఒకటి ప్రధానంగా ఉంటుంది. దీనిలో శాంత రసం, అంగిరసం, ఇతర రసాలు అంగ రసాలుగా ఉండటం విశేషం. వేదాంత సిద్ధాంతోద్ఘాటన పురస్సరంగా ఈ నాటకం సరసంగా రసికజన మనోరంజకంగా నిఖిల నాట్యగుణమండితంగా నిర్మింపబడటం గమనిస్తే శ్రీకృష్ణమిశ్రుని ఈ ప్రయత్నం ఆశ్చర్యజనకంగా కనిపిస్తుంది. కేవలం గుణాలకి వ్యక్తిత్వం కల్పించి జీవనవరమార్గాన్ని బోధించిన ఈ కవి నాటకారంభం ఇలా చేశాడు.

మధ్యాహ్నార్క మరీచికాస్వివ పయః
పూరో యదజ్ఞానతః
ఖం వాయుర్జ్వలనో జలం క్షితిరితి
త్రైలోక్య మున్మీలతి।
యత్తత్త్వం విదుషాం నిమీలతి పునః
స్రగ్భోగిభోగోపమం
సాంద్రానంద ముపాస్మహే తదమలం
స్వాత్మావబోధం మహః॥

(మధ్యాహ్నపు ఎండవల్ల ఏర్పడిన ఎండమావులలో నీటిని భావించినట్లు, ఆకాశం, గాలి, నిప్పు, నీరు, భూమి అనే త్రైలోక్యస్మీలనం కలుగుతోంది. మళ్ళీ విద్వాంసులకు ఏ స్రగ్భోగిభోగోపమమైన (రజ్జుసర్పభ్రాంతి) తత్త్వనిమీలనం కలుగుతోందో ఆ సాంద్రానందమూ, అమలమూ, స్వాత్మావబోధమూ అయిన మహస్సు నుపాసిస్తున్నాము.) ప్రథమాంకంలో కాముడు తన ప్రియురాలైన రతితో-

ఆహో మిత్ర, ప్రథితమేవ సహోదరాణా
ముజ్జృంభతే జగతి వైరమితి ప్రసిద్ధం
పృథ్వీ నిమిత్తమభవత్కురు పాండవానాం
క్షీవస్తథాపి భువనక్షయ కృద్విరోధః॥"

(ఒక భోగవస్తువు నిమిత్తంగా సోదరులలో వైరం పెరుగుతుందనే సంగతి ప్రసిద్ధం. భూమికోసం కురుపాండవులలో లోకక్షయకారియైన విరోధం సంభవించింది) అమిషమంటే మాంసం ఇక్కడ ఆమిషశబ్దం లక్షణార్థంతో భోగ్యవస్తుబోధకమైంది. ఏకామిష ప్రభవవైర మనటంద్వారా భోగ్యవస్తు నిమిత్తకమైన వైరం సోదరులలో కనిపిస్తోందని కురుపాండవయుద్ధం ఉదాహరింపబడింది.

ఈ నాటకంలో అద్వైత, చార్వాక, జైన,బౌద్ధ,కాపాలికాది మతాల సిద్ధాంత విచారం జరిగింది. భారతంలో కురుక్షేత్రానికి ప్రాధాన్య మున్నట్టే ఇక్కడ రెండు క్షేత్రాలు రంగస్థల స్థితిని పొందాయి. ఒకటి కాశీక్షేత్రం, రెండవది పురుషోత్తమ క్షేత్రం. వివిధ ఆచారాల సూచన వీటిలో కనిపిస్తోంది.

ఇది ఆరంకాల నాటకం. వీటిలో క్రమంగా 1. వివేక మహామోహాల విచారం 2. మహామోహ విలాసం 3. పాషండవిడంబనం 4. వివేకుని ప్రయత్నం 5. వైరాగ్య ప్రాదుర్భావం 6. జీవన్ముక్తి అనే విషయాలున్నాయి.

ఈశ్వరుడనే రాజు. ఆయన భార్య మాయ. వారి కొడుకు మనస్సు. అతనికి ప్రవృత్తి, నివృత్తి అని ఇద్దరు భార్యలు. ప్రవృత్తికి మహామోహాదులైన పుత్రులు జన్మించారు. నివృత్తి కొడుకు వివేకుడు. ఈ సవతికొడుకులకు రాజ్యకాంక్షవల్ల కలహం సంభవించింది. తుదివరకి వివేకుడికి విజయమూ, మహామోహాదులకి పరాభవమూ కలిగాయి. తరువాత ప్రబోధ చంద్రోదయమైంది. విష్ణుభక్తి అనే పేరుగల దేవి, కథానిర్వాహం చేస్తుంది. ఇక్కడ నాయకుడికి శత్రువు (ప్రతినాయకుడు) మహామోహుడు. అతని మంత్రులు కామ, క్రోధ, దంభాహంకారులు. శ్రద్ధ అనే స్త్రీ వివేకుని అమాత్యుడైన సంతోషుని ...రించింది. శ్రద్ధకు చెలికత్తె మైత్రి. వివేకుని పత్ని మతి ఆమె దాసి క్షమ. మహామోహుని భార్య మిథ్యాదృష్టి. హింస క్రోధుని భార్య. లోభుని భార్య తృష్ణ. ఈ పేరులతో ఇక్కడ పాత్రల మనోభావాలు భావుకమహాశయులు భావింతురు.

ఇంక నాటకంలో అక్కడక్కడ ఆయా పాత్ర భాషణల పరిశీలనద్వారా కవి ఉద్దేశించిన ఉపదేశం గ్రహించటానికి ప్రయత్నిద్దాం. రతి తన పతియైన కాముణ్ణి అడుగుతుంది- "ఆర్యపుత్రా! మీకూ, వివేకకముదను ప్రభృతులకు ఉత్పత్తిస్థాన మొకటేనని విన్నాను" కాముడు-ప్రియా! ఉత్పత్తిస్థాన మొకటేనని చెప్పేదేమిటి? మా తండ్రియే ఒక్కడు. "తథాహి-

సంభూతః ప్రథమ మహేశ్వరస్య సంగా
న్మాయాయాం మనఇతి ప్రతీత తనూజః।
త్రైలోక్యం సకల మిదం విసృజ్య
యేనాథో జనితమిదం కులద్వయం నః॥

(ప్రథమమైన మహేశ్వరుని సంగంవల్ల మాయయందు మనస్సనే ప్రసిద్ధుడైన పుత్రుడు పుట్టాడు. ఈ త్రైలోక్యాన్ని విడిచి అతనివల్ల మా కులద్వయం ఉదయించింది)

ఇల్లా ఇక్కడ మానవత్వంలో విరుద్ధ భావ జాతానికి ఒకటే ఉత్పత్తిస్థానమూ, విభిన్నతా ప్రకటింపబడ్డాయి. క్రోధుడు తన నీవిధంగా ప్రకటించుకొంటున్నాడు-

"అంధీకరోమి భువనం బధిరీకరోమి
ధీరం సచేతన మచేతనతాం నయామి
కృత్యం న పశ్యతి న యేన హితం శృణోతి
ధీమాన ధీతమపి న ప్రతిసంధధాతి॥"

(లోకం అంధమూ, బధిరమూ అయ్యేలా చేస్తాను. సచేతనుడైన ధీరుడికి అచేతనత్వం కలిగిస్తాను కర్తవ్యం గమనించక, హితం వినక ధీమంతుడుకూడ తాను

వదిలివది ధారణ. శీలపాలనత పోయే ట్లు చేస్తాను)

అతని ప్రతాపమిది. ఈ క్రోధుడు హింసతో అంటాడు- "ప్రియా! నీవు సహధర్మచారిణివై యుండగా మాతృ పితృ వధ కూడ నాకు స్వల్పవిషయమే. (కోయం మాతాపితా వా) ఈ తల్లి యెవరు? తండ్రెవరు? సోదరు లెవరు? పురుషులు? ఈ బంధువర్గమంతా కాంత త్వం. ఈ జ్ఞాతులు కలిసి వీరు కుల్యాశ్చో ష్టితులు. ఈ జగమంతా అగర్భవా ని శ్శేషం చేయనంతవరకు నా శరీరంలో క్రోధాగ్నికి నా ఉపశమించదు."

హింసాసహాయుడైన క్రోధుని నిశ్చయ మిది.

(1) ఈ నాటకంలో శ్రద్ధ మూడు రకాలుగా చూపింపబడింది. సాత్త్వికి, రాజసి, తామసి అని. తృతీయాంకంలో భిక్షు విలా అంటాడు.

"ఓ ఉపాసకులారా! భిక్షువులారా! వినండి భగవంతుడైన సుగతుని వాక్యా మృతం. (పుస్తకం చదువుతాడు) "నేను దివ్యచక్షువుతో లోకాల సుగతి దుర్గతు లను చూస్తున్నాను. సర్వసంస్కారాలు క్షణికాలు. ఆత్మ స్థాయి కాదు. అందుచేత భిక్షువులు- భార్యలు ఆక్రమిస్తుంటే ఈర్ష్య పడకూడదు. ఆ ఈర్ష్య అనగా చిత్తమలం (మనస్సులోని మాలిన్యం)" అని. తరువాత శ్రద్ధను పిలిచి "ఉపాస కుల్ని భిక్షువుల్ని ఆలింగనం చేసుకొని చిరకాలం ఉండు" మని ఆజ్ఞాపిస్తాడు. ఇక్కడ ఈ శ్రద్ధ తామసి అని గ్రహిం చాలి. ఈ భిక్షువచనాలవల్ల ఆకాలపు బౌద్ధుల దుర్గతిని తెలిపే ఐతిహాసిక విశే షం అవగతమవుతోంది. వారి మతంలో ఉన్న ఆత్మకు అనిత్యత్వం, శరీరానికి నిత్యత్వం అనేది అంగీకార్యం కావచ్చు కాకపోవచ్చు. దానివల్ల ఎవరికీ హానిలేదు. కాని "భిక్షువుకారాదారక్రమమున్న చేర్పి త్వం" అని చెప్పబడిన మాట మాత్రం భిక్షువుల పతనావస్థను తెలియజేస్తోంది. దాన్ని సర్వమతానుయాయులూ గుర్తిస్తా రనటంలో విప్రతిపత్తి లేదు.

(2) కపాలం రూపధారిణియైన శ్రద్ధను గురించి కరుణ "రజస్సుదాయక సూతి" (కూతురు) అంటూ ఇలా వివరిస్తుంది.

"నిస్పష్టనీలోత్పలలోచనా
నరాస్థిమాలాకృత చారుభూషణా
నితంబినీ స్తన భారమంథరా
విభాతిపూర్ణేందుముఖీ విలాసినీ"

(నల్లని కళ్ళతో లావుగా ఉండి నరుల యెముకల దండ ధరిస్తుంది)

(3) సాత్త్వికయైన శ్రద్ధ-
నా తీర్థజలే, నా తీర్థస్థలే,
నాద్రిగిరి గహ్వరేషు, నాస్తి పాతాళే ।
సా విష్ణుభక్త్యా సహితా నివసతి
హృదయే మహాత్మనాం ॥

(ఈ శ్రద్ధ జలంలో లేదు. కొండ గుహల్లో లేదు, పాతాళంలో లేదు, విష్ణు భక్తులైన మహాత్ముల హృదయాల్లో ఉం టుంది).

ఇక నాటకంలో మూర్తుల రూపంలో జగత్సత్యం వెల్లడవుతూ ఉంది తైర్థికులు చెపుతారంటూ ద్వితీయాంకంలో దంభు డు తీర్థఫలాన్నిలా వివరిస్తాడు.

యస్య పాదౌచ హస్తౌచ మనశ్చైవ
సుసంయతం ।
విద్యా తపశ్చ కీర్తించ సతీర్థఫల మశ్నుతే॥

("శాంతిలో సంయతేంద్రియులకే కాని యితరులకు తీర్థఫలప్రాప్తి లేదు" అని వ్యాఖ్యానంలో ఉంది)

చంద్రికాఖ్య వ్యాఖ్యలో ఇలా ఉంది- కృచ్ఛ్రచాంద్రాయణాది తపస్సులు ఇచ్చి-

"అద్భిర్గాత్రాణి శుద్ధ్యంతి మనస్సత్యేన
శుద్ధ్యతి ।
విద్యాతపోభ్యాం భూతాత్మా బుద్ధిర్జ్ఞానేన
శుద్ధ్యతి"

తచ్చజ్ఞానం భవేత్పుంసాం
సమ్యక్కాశీనిషేవణాత్ ।
కాశీసేవనతా తస్మాద్విశ్వేశే
కరుణోదయః ॥
తతో మహోదయావాప్తిః
కర్మనిర్మూలనక్షమా ।"

నీళ్ళతో దేహాలు, సత్యంతో మనస్సు శుద్ధి పొందుతాయి. ఇత్యాదిగా కాశీ నివాసం జ్ఞానోదయకారక మవుతుంది అంటారు.

అలాగే-

శ్రుతిగ్రహాదుపావృత్త
స్సంతుష్టో యేన కేనచిత్ ।
అహంకారవిముక్తశ్చ సతీర్థఫలమశ్నుతే ।
అదాంభికో నిరారంభో
లఘ్వాహారో జితేంద్రియః ।
విముక్తస్సర్వసంగైర్యః సతీర్థఫలమశ్నుతే
అక్రోధనో ఽమలమతిః
సత్యవాదీ దృఢవ్రతః ।
ఆత్మోపమశ్చ భూతేషు సతీర్థఫలమశ్నుతే ॥
ఇత్యాదికం ఉదహరింపబడింది.

ఇలాగే తత్త్వావబోధం-

అస్తంగతేషు తనయేషు విలీనమోహో
వైరాగ్యభాజి మనసి ప్రశమం ప్రపన్నే ।
క్లేశేషు పంచసుగతేషు సమం సమీహాం
తత్త్వావబోధ ముదితః పురుషస్తనోతి ॥

కామాదులైన తనయులు అస్తమించాక మోహం పోయి, వైరాగ్యాన్ని పొందిన మనస్సు ప్రసన్నం కాగా, పంచక్లేశాలు సమబుద్ధిని పొందినప్పుడు పురుషు డంతటా తత్త్వావబోధ సముఖుడని తాత్పర్యం.

పంచక్లేశాలు :- 1. అవిద్య (మిథ్యా జ్ఞానం) 2. అస్మిత=బుద్ధ్యాత్మల ఐక్యాధ్యాసం 3. రాగం = విషయేచ్ఛ 4. ద్వేషం=నసాధనమైన దుఃఖమున అప్రీతి. 5. అభినివేశము=మరణ భయం.

ఇదే భగవద్గీతలో-

"యోనహృష్యతి నద్వేష్టి నశోచతి నకాంక్షతి" అని చెప్పబడింది "అగ్నే శ్శేషం ఋణాచ్ఛేషం శత్రోశ్శేషం నశేషయేత్" అనే ప్రసిద్ధ లోకోక్తి ఇక్కడ పూర్వపాద సహితంగా కనిపిస్తోంది పూర్వపాద మిది- "అనాదర పరోవిద్వా నీహమానః స్థిరాంశ్రియం" స్థిరమైన సిరిని కోరుకొనే పండితుడు అగ్న్యాదుల శేషనివారణంలో అనాదర పరుడు కారాదని తాత్పర్యం. "ఏకమేవా ద్వితీయం బ్రహ్మ" అనే సిద్ధాంతం వివరింపబడింది.

ఏకమేవ సదాబ్రహ్మ సత్య,
మన్యద్వికల్పితం।
కోమోహ స్తత్రకశ్శోకః
ఏకత్వ మనుపశ్యతః॥

ఎప్పటికీ బ్రహ్మ ఒక్కటే సత్యం. మిగిలినదంతా కల్పితం. ఏకత్వాన్ని దర్శించేవాడికి మోహమేమిటి? శోకమేమిటి? అని తత్త్వదర్శనం అపత్యనాశనంచేత భిన్నుడైన "మనస్సు"ని ప్రబోధించటానికి (విష్ణుభక్తి చేత ప్రేరితయై) సరస్వతి యత్నిస్తుంది. ఆ సందర్భంలో చింతించరాదని ఆమె అంటుంది.

ప్రకాండపాతజాతనా మార్ద్రాణాం
మర్మభేదినాం।
గాఢశోకప్రహారాణా మచింతైవ
మహౌషధం॥

(అనుకోకుండా వచ్చిపడి ఆర్ద్రమై మర్మభేదనం చేసే గాఢశోకపు దెబ్బలకు అచింతయే (చింత లేకపోవటం) గొప్ప మందు.) అని ఈ సూక్తి-

"అనిర్వేదః శ్రియోమూలమ నిర్వేదః పరం సుఖం" ఇత్యాదిగా సాగిన వాల్మీకి సూక్తిని (సుందరకాండలో హనుమన్ముఖతః వచ్చింది) జ్ఞప్తికి తెస్తోంది. సరస్వతి కూడ 'ఇది పూర్వం మునులుపదేశించిందే' అంటుంది మమతా వాసనా నిబంధనమైన మోహాన్ని వివరిస్తూ సరస్వతి-

మార్జారభక్షితే దుఃఖం యాదృశే
గృహకుక్కుటే।
నతా దృఙ్మమతా శూన్యే కలవింకేఽథ
మూషకే॥

ఇంటి కోడిని పిల్లి తినేసినప్పుడు కలిగిన దుఃఖం వంటిది పిచ్చుకగాని, ఎలుకగాని పోతే కలుగదు. ఈ సర్వానర్థాలకీ బీజమైన మమకారాన్ని తొలగించటానికి ప్రయత్నించాలి. భిన్నప్రవృత్తులు గల అనే కాగమాలకికూడ ఐక్యమే ప్రబోధింపబడిన సంగతి తెలుసుకొని మననం చెయ్యవలసి ఉన్నట్టు కనిపిస్తోంది.

సమానాన్వయజాతానాం
పరస్పరవిరోధినాం।
పరైః ప్రత్యభిభూతానాం ప్రసూతేః
సంగతిః శ్రేయం॥

యేన వేదప్రమాణానాం తేషా మవాన్తర విరోధేపి వేదసంరక్షణాయ నాస్తిక పక్ష ప్రతిక్షేపణాయ శాస్త్రాణాం సాహిత్యమేవ. ఆగమానాంచ తత్త్వం విచారయతా మవిరోధఏవ? ఇత్యాది వాక్యాలతో జ్ఞానోదయం కలిగించి అధునాతన కాలానికికూడ "మన మిట్లా ప్రవర్తించాలి" అని ఉపదేశతుల్యంగా కనిపిస్తోంది.

దురవగాహ మహావిషయాలకి నాటకంలో సులభతరమైన మార్గం కథాసన్నివేశ కల్పనారూపంలో సంభాషణచాతుర్యంతో అవగాహన అయ్యేలాగ చూపించబడింది. అయినప్పటికీ కాలం దురతిక్రమం కదా!

చతుర్థాంకంలో రాజు అనాది-అది కేశవుడు అయిన విష్ణువుయొక్క ఆయతనానికి వెళ్ళి భగవంతుణ్ణి స్తుతిస్తాడు. దండకరూపమైన ఈ స్తోత్రంలో కూర్మ, వరాహ, నృసింహ, బుద్ధ, వామన, బలభద్రాద్యవతారాలు చెప్పబడ్డాయి. ఇతర నాటకాలకంటె భిన్నమై దండకరూపమైన ఈ స్తుతి విశిష్టంగా ఇందులో భాసిస్తోంది. నాటకాంతంలో భరతవాక్యం కంటె ముందు పురుషుడిల్లా అంటాడు.

ప్రశాంతారాతిరగమత్ వివేకః
కృతకృత్యతాం।
నింజన్సే సదానందే పదేచాహం
నివేశితః॥

(వివేకుడు శత్రువిజయం చేసి కృతకృత్యుడయ్యాడు నేనుకూడ రజో రహిత సదానందపదవి నందుకొన్నాను) దీనితో ప్రయత్నంకల్ల లక్ష్యం సాధించినట్లర్థమవుతోంది.

సహస్రాబ్దాలక్రితం అద్వైత సిద్ధాంత ప్రబోధంకోసం విరచితమైన ఈ నాటకం ఈనాటికీ ప్రబోధనాటకంగా పండిత లోకంలో ప్రచలితమైంది. ఆధునిక యువలోకం మన సంప్రదాయసంస్కృతి విశేషాన్నిటువంటి నాటకాలవల్ల తమ జీవితాలని తీర్చిదిద్దుకొనే తరుణోపాయం అర్జించటానికిది సాధనం.

* * *

J Suryanarayana Murty
F/o J S S Prasad
Q No 173, New BMPE
H W P Colony
ASWAPURAM-507 116
Khammam Dt , A P.

0—0

యామున విజయ విలాసం - పరిష్కర్తకు లభించని పాఠాలు

— శ్రీ కపిలవాయి లింగమూర్తి

ఇది పంచమహాకావ్య పరిమితమైన ఒక రసవత్ప్రబంధం. దీన్ని మద్రాసు ప్రభుత్వం వారి ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం వారి నుండి శ్రీ గన్నవరపు సుబ్బరామయ్యగారు క్రీ.శ. 1959 లో పరిష్కరించి ప్రకటించినారు.

వైష్ణవంలో అంటే విశిష్టాద్వైతంలో యామునాచార్యునికి ఒక ప్రముఖస్థానం ఉంది. అందుచేత అతని చరిత్రలు చాలా నాలుగు వెలసినవి. తెలుగువారికి ఇతని చరిత్రకు సంస్కృతంలోని దివ్యసూరి చరిత్రం ఆధారం. అదిగాక ఆ భాషలో ఇతనిపై ఒక స్వతంత్రకావ్యం కూడా ఉంది.

ఆంధ్రవాఙ్మయసూచికలో యామునాచార్య చరిత్రలు సింగరాచార్యునిది ఒకటి (1882) సంధ్యావందనం అబ్బయాచారిగారిది ఒకటి (1911) రామేశ్వర శతావధానిగారిది ఒకటి (1918) కనిపిస్తున్నవి. ఇవన్నీ ముద్రితాలు. వాని సంవత్సరాలు మండలీకరణంలోనివి.

ఇవిగాక ముడుంబ రంగాచార్యులుగారి పరమభాగవత చరిత్రలోగూడ ఇతని చరిత్రం చెప్పబడింది. ఇవన్నీ పద్యకావ్యాలే.

ఇక ప్రస్తుతమైన ఈ కావ్యం వెంకట కృష్ణమాచార్య ప్రణీతం. అతని ఇంటి పేరు తిరుమలచిలుక్కూరువారు. వీరు శఠమర్షణగోత్రులు. ఆపస్తంబసూత్రులు. ఈయన తాతగారు వృద్ధానంతదేశికులు. తండ్రిగారు శ్రీనివాసాచార్యులు. ఈయన భరతము త్తేశ్వరాలయం కంఠీరవ దసేచిరుదు ఉన్నది.

ఈ కవిగారికి శ్రీ వీరరాఘవ పరివ్రాజకులు మతగురువులు, శ్రీ గోపాలకృష్ణులు విద్యాగురువులు శ్రీ శైలదేశికులు కావ్యగురువులుగా ఉన్నారు.

ఈ కావ్యం తిరువళ్ళూరి వీరరాఘవస్వామికి అంకితం. కాని కవిగారి కాలనిర్ణయం మాత్రం తెలియదు.

ఈ కవి తన కృతికి యామునవిజయవిలాసం అని పేరుంచటంతో శ్లేషచమత్కారాలకు ప్రసిద్ధమైన విజయవిలాసాన్ని సూచించినాడు. తెలుగులో హనుమచ్చరిత్రం- విజయవిలాసం అవతరించిన పిమ్మట వాని ప్రభావంలో తప్పించుకున్న కవులరుదు. వసుచరిత్ర సంస్కృత శబ్దశ్లేషలకు పేరు పొందగా విజయవిలాసం తెనుగుపానుకలకు నిరుపమాన ప్రశస్తి చెందింది. అందుచేత ప్రబంధయుగం చివరనాటి కవులు విజయవిలాసంపైపే ఎక్కువగా మొగ్గినారు.

ప్రస్తుతమైన ఈ కావ్యంలో ఏదో ఒక శబ్దాలంకారం లేదా చమత్కారం లేని పద్యం లేదనవచ్చు. దానికితోడు కవి నిరంకుశుడు కనుక వ్యాకరణాతికమైన పలుకుబడులు యథేచ్ఛగా ఉపయోగించినాడు. అట్లని ఎక్కడా ఈతని పద్యధార కుంటుపడదు కాబట్టి ఇందులోని కథాగమనం, శైలీపారశ్యం, రచనలోని సరసత్వమే దీని పరిష్కారానికి మూలప్రేరకాలైనవి.

మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారంలో ఇది ఒకే ఒక ప్రతి ఉండేదట. అదికూడ పంచమాశ్వాసంలో చివరన కొంత లోపించగా అప్పటి ఆ గ్రంథాలయాధికారులు శ్రీ టి. చంద్రశేఖరన్ గారు తమకుగల సాహిత్య ప్రియత్వం, సంప్రదాయంపై ఉండే మక్కువ చేత లుప్తావస్థను చేరుకున్న ఈ ప్రబంధాన్ని నామమాత్రావశిష్టం కాకుండా పరిష్కరింపించి ముద్రించి పాఠకలోకానికి మహోపకారం చేసినారు.

పరిష్కర్తగారు ఆనాడు దీని పాఠభేదాలకు ప్రత్యంతరం లభిస్తుందేమోనని ఎంతో ప్రయత్నం చేసినారట గాని అది నిష్ఫలమైనట్లు తెలిపినారు. నాకు దీని ప్రతి ఒకటి క్రీ.శ. 1971 మార్చిలో లభించింది. అది తాళపత్రప్రతి. నేను దాన్ని ఎత్తివ్రాసికొని ఏప్రిల్లో మల్లీసాంతదారునికి యిచ్చినాను. నాకు లభించిన ఈ ప్రతి కూడా అక్కడక్కడ క్రిమిదష్టంగా ఉన్నది. నేను ఆ భాగాలను అలాగే చుక్కలతో వ్రాసినాను.

ఆ తర్వాత నేను దీన్ని చాలా కాలానికి హైదరాబాదులో సాహిత్య అకాడమీ ఏర్పడిన పిమ్మట ఒకపర్యాయం వారికి ఆర్థికసహాయం నిమిత్తం పంపినాను. అప్పుడది యింతవరకే ముద్రితం అని నా ప్రతిని నాకు పంపినారు. ఆమాటవిని నాకిక దీనిపై ఆపేక్ష తొలగిపోయి ఒకచోట దించినాను.

అలా ఉండగా క్రీ.శ. 1983 లో నేను మిత్రులు శ్రీరంగాచార్యగారు మద్రాసు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ నుండి వారి ప్రచురణలు కొన్ని తెప్పించుకున్నాం. అప్పుడు నేను కోరిన ప్రతులన్ని రెండేసి వచ్చినవి కాని యిది మాత్రం

ఒక్కటే వచ్చింది. అప్పుడు శ్రీరంగాచార్యగారు మా దగ్గర వ్రాతప్రతి ఉంది కదా అని ముద్రిత ప్రతిని తాను ఉంచుకున్నారు. అయితే ఒకపర్యాయం నా వ్రాత ప్రతిని ఆ ముద్రితప్రతితో సరిచూసుకోవలె ననుకున్నాను గాని ఎప్పుడూ కుదరలేదు. ఈవిధంగా ఈ ప్రతి నాదగ్గర ఎంతోకాలం నుండి నిద్రలో ఉన్నది.

శ్రీ సుబ్బరామయ్యగారికి తాను ప్రతిని పరిష్కరించే నాటికి పాఠభేదాలకు మరో ప్రతి లేదు కాబట్టి వారు తమకు లభించని లుప్తపాఠాలు అలాగే ముక్కలతో విడిచినారు కాని పూరించే ప్రయత్నం చేయలేదు. అందుచేత ఇక యిప్పుడు నాకు లభించిన పాఠాలు చూడండి ప్రథమాశ్వాసం - నైమిశారణ్యవర్ణన-

1. పుణ్యజనాశ్రమాగమ విముక్తము
సర్వపురాణ రత్నని
త్పుణ్యము సద్విజా నిమిష
భావన భూషణ ..
శంకకార్పణ్యము 1-41

ఇక్కడ నా ప్రతిలో 'అల్పశంక' అని ఉంది. అప్పుడది 'అల్పశంకకార్పణ్యము' అని ఏర్పడి కొద్దిగా కూడ బురదలేనిది అనే అర్థాన్ని యిస్తుంది.

2. ఈశ్వరభట్టు గృహవర్ణన-ఎత్తుగతి.

తే. అతులసామ్రాజ్యములెల్ల నతనియిల్లె
పేకెవ...మ్నాయఫణితికతడె
బ్రహ్మదేవుడు___ 1-43

ఇక్కడ నాకు లభించిన పాఠం. 'పాకెపట్టు సదామ్నాయ' ఫణితికతడె, బ్రహ్మదేవుడు, అని ఉంది.

పాకెపట్టు (పాకెము+పట్టు) పడ్వాది సంధిలో మువర్ణకలోపం జరిగి-
ఇది విడిదిస్థలం అనే అర్థాన్ని యిస్తుంది.

ము. గురుడాచార్యుడు, వజ్రమాయు
ధము, లేఖుల్సన్నైదిక్కు శ్రీ
హరి స్వర్లోకము పాకెపట్టు-
ధ ర్త్య-నీతి-81

(ఎంకూచి అనువాదం) అని దీనికి యితర ప్రయోగాలు కూడా ఉన్నవి.

ద్వితీయాశ్వాసం - యామున విహార ప్రసంగం

2. అయ్యగ్రాహి-శంకర వశంకర
విషంకర జనాంతక, ని
రంతక ..కాంతక కృతాంక
గురుపూజా- 2-88

ఇక్కడ నా ప్రతిలో నిరంతక పరాంతక కృతాంక గురుపూజా - అని ఉంది.
ఇది అనుప్రాసకు కూడా సరిపోయింది.

తృతీయాశ్వాసం-యామున దంపతుల గృహప్రవేశం-

4 కా అర్యామోద కళాభిరామ ..
దీని చతుర్థపాదం
ఆర్యుల్ వోవ సతీపతుల్ ..
ప్రభిన్నారూఢులై ఏకచోక్-3-164

అని ఉంది దీనికి నాకు లభించినపాదం 'ఆర్యాపోవ సతీయుతంబుగ ప్రభిన్నారూఢులై ఏకచోక్. అని ఉంది.

ఇక్కడ పాదపూరణకు రెండు అభువులు మాత్రమే అవసరంగాని నాకు లభించిన పాఠంలో శబ్దరూపం కొంత మారింది.

5. ఇదే సందర్భంలో వసంతాగమనం-

సీ. ఒక కొమ్మనిక నించి యుండిరి
పూవులు చల్ల- 3-167

అనే సీసంలో తృతీయపాదంయొక్క ఉత్తరార్థం, చతుర్థపాదపూర్వార్థంలో పించినవి. వానికి నాకు లభించినపాఠాలు
నొక హేమవల్లి చంపకదామ మర్పింప-
(నొక హేమవల్లి కోరకము లొసగ)
(నొకవిరిరెమ్మ పూపరము సమర్పింప)
నొకవిరిరెమ్మవిరి భాషితములంప-
అనిఉన్నవి.

నాకులభించిన ఈపాఠంలో స్త్రీవాచకాలు పూర్వార్థఉత్తరార్థాలలో ఒక్కటిగనే ఉండటంవల్ల చతుర్థపాదపూర్వార్థంలో యతి కూడ తప్పింది. చతుర్థాశ్వాసం-కోలాహలుడు తన పరిభవం రాజుకు తెలుపుకొనుటం-

6 చ. ఉవకములేని యేలు .చే.
పదిలముగాని లేదు గురికాయము
సుమారు చిదిరవాడు-4-105

ఇక్కడ నాకు లభించినపాఠం 'చవనివాడు'-(చవి+ఈని) చవి ఈయని అనగా లేని అనే తాత్పర్యంలో ఒక విధంగా సరిపోతుంది. ఇక 'గురికాయము సుమారు' అనేది గురి'కారనికాడు' అని నేను భావిస్తున్నాను. అక్షరాల పొరపాటులో ఆ విధంగా చదువబడింది. 'కారు అంటె' ఎక్కు 'అత్యం అనే అర్థం తెలంగాణాలో వాడిలో ఉందికాబట్టి 'గురికారనికాడు' అన్నప్పుడు లక్ష్యాన్ని భేదించని శాస్త్రం అన్న అర్థంవస్తుంది. దీనికి ఇప్పటికి నాకతోచిన రూపం యిది.

7. శతారి విజయసందర్భం-

7 చ. మధురకవి ప్రణీతమగు మంచి
ప్రబంధ ..బంధమూడ్పత
న్మధురము గ్రోలి 4-209

ఇక్కడ మంచి ప్రబంధము. అన్నది నాకు లభించిన పాఠం.

8. విష్ణుచిత్తుని మహిమాభివర్ణనం-

సీ. కొమరైన కొమ్మలు - కోటకొమ్మలు
చూచి- 4-219

ఈసీసంలోని చతుర్థపాదం
గురుకంఠ నికరాళి కంజరపాళి-

అని కొంత లుప్తమయింది. ఇక్కడ నాకు లభించిన పాఠం 'కంజరవరపాళి', ఇది యతికి అరానికిగాని భంగంలేకుండా సరిగా ఒదిగిపోయింది.

పంచమాశ్వాసం-కోలాహలుని అర్థ విచారం.

9. శా. నాశీలిత్వమునా మహా
మహిమమున్-5-96

ఈ శార్దూలంలో చతుర్థపాదం
సైసంజాలక దైనమింతవని
నాజన్మంబునందల్పుటల్-

అని ఉంది. ఇక్కడ పరిష్కర్తలు ప్రాస భంగంగా తలచినారు కాని ళ. స ప్రాస కన్నడంలో కవిరాజమార్గం అంగీకరించింది. తెలుగులో దీన్ని రంగ కవి చెప్పినాడు. దీనికి 'సమీపప్రాస' అని పేరు. శివకవులు దీన్ని నిరర్థకంతరంగా ప్రయోగించినారు.

క. విసరుహాగత్యుని ప్రాతను
మసిబొట్టా తుడిచిపెట్ట
మాధవునైనన్
పొసటగను వెల్చునైనను
వశమా నే పూర్వకర్మ
బలమునుపంగన్

అనేచాటువు ఒకటి ఈ ప్రాసప్రసిద్ధమైన ఉదాహరణంగా ఉంది.

ఇక్కడ సైను అనేది 'సైంచు' అనే దాని రూపాంతరం. ఇది జానపదుల ప్రయోగం. కవినిరంకుశుడు కనుక యిక్కడ దీన్ని ప్రాసకోరకు స్వీకరించినాడు.

10. సీ. విజ్ఞానమూదిక .. నమూదయించి
మూచ్చటలాలించి
పొసపోతి - 5-105

ఇక్కడ 'విజ్ఞానమూడిగి లోనజ్ఞాన మూదయించి' అని నాకు లభించిన పాఠం, ఇది అర్థానికి సందర్భానికి కూడ సరిపోతుంది.

11. యామునాచార్యుడు కోలాహలుని అధిక్షేపించే సందర్భం-

చం. పెలపెలపోయి పెండు వడిపె
మరుమేస్సులకించి యుగ్రుపుల్ -
5-124

ఈ పద్యం ప్రథమపాదం లభించలేదు. నా ప్రతిలో ఇది

'జలజలరాలమై చెమట జాలొడికల్
గాని చెక్కుటేర్చులో-

అని సమగ్రంగా ఉంది అంతేగాక ఈ పద్యాన్ని పరిష్కర్తగారు

'విరాళిగూడి - అని ఆగి పోవటంతో పంచపాదిగా భ్రమించినారు కాని ఇక్కడ 'నన్' అనే క్రియాప్రత్యయం మాత్రమే లోపించింది.

12. ఈ అశ్వాసంలోనే - 'అని సేవించి నుతించి'-5-191 అనే పద్యం తక్కిన భాగమంతా లోపించింది. నాకు లభించిన ప్రతిలో ఈ పద్యం దీని తరువాతి గీతం కూడ లేవు.

ఇక చివరిదైన "తనయుడు గెల్పెంచి" 5-200 అనే పద్యం తృతీయ పాదంలో యతిదాటిన పిమ్మట మిగత భాగం లభించలేదు. అంతేగాక ఇకదాని తరువాతివిగూడ వానికి లభించలేదు కాబట్టి వాటిని ఈ క్రింద యిస్తున్నాను.

చ. తనయుడు గెల్పెంచి తలిదండ్రులు
మెచ్చివరేతిరాజ యా
తనయుడు గంగ జేయ బహుశాసనమున
దోంగన్ జనించెపో
తనయుడు రాజులొల్లదు యథార్థము
అంచు నుతించి రొంచనూ
తనయుడు రాజసుందరి జతాంకనుడై
కడుంయామునే నేయుడున్.

చ. జనకుని పాదపద్మములు చక్కగ
పెంక్కి గృహాంతరంబునన్
జననికి వందనమ్మిడి ప్రసన్నత దేవిని
గారవించి స
జ్జన బుధబంధు వృద్ధగురు సంఘము
నాక్కల మంచి మంచిభో
జనముల తృప్తి చేసి గురుచంద్రుడు
సాంద్రగుణాభిరాముడై

ఉ. ధారుణి నేలుచుండెనని తామరసానను
డిట్లు దేవిపో
మారని యామునేయ విజయంబున
దెల్పెనటంచు బల్కల్
లాడుచి కొనకాదిమునులంగని
మూతుడు దెల్పె నీకృతిన్
తారలు చంద్రసూర్యులు విధాతలు
గల్గినదాక వెల్గగన్.

చ. భువనకుమారమార జనకా జనకాను
విరామ రామభూ
ద్వనజనివాస వాసుధర
వాసుధవామృత ధామదామకాం
చన పటుమిత్రజాభి వనజా
దనుజాంతక నందనందనా
మునినుత రాజరాజ తిలమా కృసమూర్త
విచారచారణా!

మాలిని-సరసహృదయవాసా
పారదాంపేయవాసా
సురచిరదరహాసా
సుందర శ్రీవిలాసా
భరదనుజవినాశా
కాంచనోత్తంసవాసా
పరమపద విభాసా
ధర్మవల్లీనివాసా.

గద్య-ఇది శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాప
నాచార్య......

ఇక్కడికి పుస్తకంలో నాకు లభించిన పాఠభేదాలు పూర్తి అయినవి. ఇక నాకు లభించిన ప్రతిని గురించి వినండి.

2

ఇది శ్రీమద్వైదికమార్గ ప్రతిష్ఠాపనాచార్య శ్రీశైలదేశిక మహాప్రసాదలబ్ధ కవితా విచిత్ర నిఖిల భాగవతమిత్ర శఠమర్షణ గోత్రాపస్తంబసూత్ర పరమపవిత్ర తిరుమల చిగుళ్ళరేవుల వంశాబ్ధిచంద్ర వృద్ధానంతదేశికేంద్ర పౌత్ర భరతశాస్త్ర కోలాహల కంఠీరవ బిరుదాంక శ్రీనివాసాచార్యపుత్ర శ్రీమద్వీరరాఘవ పరివ్రాజకాచార్య చరణారవింద యుగళ సమాశ్రయచరిత్ర శ్రీకాంతకృష్ణ గురువర కృపాపాత్ర సరసకవి వెంకటకృష్ణమాచార్య ప్రణీతంబైన శ్రీమద్వ్యాఖ్యమైన విజయవిలాసంబను మహాప్రబంధంబునందు చతుర్థాశ్వాసము. ఇది ముద్రితప్రతి గద్య

ఇది శ్రీమద్వైదమార్గ ప్రతిష్ఠాపక శ్రీశైలదేశిక మహాప్రసాదలబ్ధ కవితాచాతుర్య నిఖిల భాగవత పరమ పవిత్ర శఠమర్షణగోత్రాపస్తంబసూత్ర అనుపమ విచిత్ర చిగుళ్లపుర తిరుమలవంశాబ్ధి చంద్ర వృద్ధానంత దేశికపౌత్ర భరతశాస్త్ర కోలాహల కంఠీరవ బిరుదాంక శ్రీనివాసాచార్యపుత్ర శ్రీకాంతకృష్ణ కృపాపాత్ర సరసకవి వెంకటకృష్ణమాచార్య ప్రణీతంబైన శ్రీమద్వ్యాఖ్యమైన విజయవిలాసంబను మహాప్రబంధంబునందు పంచమాశ్వాసము. ఇది వ్రాతప్రతి గద్య.

ఈ రెండు గద్యాలలో అచ్చుప్రతిలో, ప్రతి గద్యలోను కవి చిగుళ్ళరేవుల అని చెప్పుకున్నాడు. నాకు లభించిన వ్రాతప్రతిలో మూడు గద్యాలలో "చిగుళ్ళ" అని రెండు గద్యాలలో చిగుళ్ళపుర అని ఉంది. అంతేకాక అచ్చుప్రతిలో కవి ప్రతి గద్యలోను "శ్రీమద్వీరరాఘవ పరివ్రాజకాచార్య చరణారవింద యుగళ సమాశ్రయ చరిత్ర" అని వీరరాఘవ పరివ్రాజకాచార్యుని స్మరించినాడు. నాకు లభించిన ప్రతిలో కవి ఇతనిని పేర్కొనలేదు. అంతేకాక నేను ఈ యిద్దరు కవులు వేరువేరని భావిస్తున్నాను.

తండ్రిపేరు, తాతగారిపేరు, గురువుగారి పేరు, ఒక్కటిగా కలుస్తున్నవి కాబట్టి ఈ యిద్దరు సోదరులుగాని లేదా జ్ఞాతులుగాని కావచ్చు. మొదటివారు దాన్ని రచించగా రెండవవారు దాన్ని చౌర్యంచేసి తన పేర వెలయించుకున్నాడు అనిపిస్తుంది

నాకు ఈ ప్రతి మా తాలూకాలోనే రాకొండలో దమూరి కృష్ణమాచార్యుల యింటిలో లభించింది. ప్రతి వ్రాసినవాని దాన్ని నేను అప్పుడే వారికి యిచ్చినాను. ముద్రిత ప్రతి పరిష్కర్త శ్రీ సుబ్బరామశాస్త్రిగారు తమకు శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు సంపాదించి వ్రాసిఇచ్చిన ప్రతి ఆధారమయిందని చెప్పినారు కాబట్టి నాకు ఈ ప్రతి మా జిల్లాలో లభించింది కనుక మానవల్లి గారికికూడ లభించిన ప్రతి ఈ పరిసరంలోని తెలంగాణా ప్రాంతంలోనే లభించి ఉండవచ్చు ననుకుంటున్నాను. ఇక ఈ కవుల మూలస్థానమైన చిగుళ్ళపల్లి లేదా రేవులు చాలా ఉన్నవి.

చిగురుచెట్లను పెద్దనగారు పేర్కొన్నారు. వాని నిప్పుడు కొన్ని ప్రాంతాల పరిది లేదా సరుగుడు చెట్లు అంటున్నారు. ఈ చిగురుయొక్క బహువచనం "చిగురులు". ఈ పదం ఆచ్ఛికమాత్రాల ప్రకారం "చిగుళ్లు" అవుతుంది కాబట్టి దాని షష్ఠ్యంతరూపం "చిగుళ్ళ". దానిపై గ్రామవాచక ప్రత్యయాలు చేరి చిగుళ్ళపల్లె, చిగుళ్ళపురం, చిగుళ్ళరేవు అయినవి. వీనిలో ఈ కవులకు మూలమైన గ్రామం ఏదో పరిశీలించవలసి ఉంది.

మనవారికి గ్రంథచౌర్యమేమీ క్రొత్తగాదు. ఆ మాటకు వస్తే విష్ణువు కొందటగా మన వేదాలు సోమకుడు దొంగిలించినందుకే అవతారం ఎత్తవలసివచ్చింది కాబట్టి అలాగే పెద్దనగారికి కూడా నే ఖ్యాతిలో ఉన్నట్లు మనుచరిత్రలోని "భరమై తోచు కుటుంబరక్షణకుగా" (పీ. 9) అనే పద్యంవల్ల తెలుస్తుంది. మరి ఈ కవిగారు కృష్ణస్వామి వారి స్థితిలో కారణపడినాడో లేదోగాని "తాళిదళ సంపుట ప్రకరకాంతారంలో మాత్రం అర్థం తెలియాటు" కాగానే తెగకొట్టినాడు

ఈనాడు దైనికంగా తన పేరు, తండ్రి పేరు, వయస్సు కలిసినప్పుడు ఒకరు సృష్టి పెట్టుపై మరొకరు అసలువారి అవకాశాన్ని కొట్టివేస్తుంటారు కాబట్టి ఈ గ్రంథచౌర్యంగూడ అట్టిదే అనవలె. ఈ రంగంలో శుద్ధప్రతి వ్రాసిపెట్టుమన్నంతలో తమ పేర ముద్రించుకునేవారు కొందరైతే వ్రాసిపెట్టింది సంగ్రహించుకొని వెళ్ళి ప్రకటించుకునేవారు మరికొందరు.

ఈ ప్రకటించుకునేవారు కూడ కొందరు మూలం ఏమాత్రం మార్చకుండానే ప్రకటించుకుంటే మరికొందరు పేరు మాత్రం మార్చి మరికొందరు లోపలి విషయంగూడ కొంత తారుమారుచేసి తమది అనిపించుకొని ప్రకటించుకుంటూ ఉంటారు. ఈ కవి ఈ చివరికోవకు చెందుతాడు. ఇక ఓక ఘట్టంలో మూలానికి ఈ కవి చేసిన మార్పులు కొన్ని చూపిస్తాను పరిశీలించండి.

— ప్రథమాశ్వాసం —

ఇది సైనికారణ్యవర్ణనంతో ప్రారంభమౌతుంది. అది ఈవిధంగా ఉంది.

1. మ. వరద శ్రీకములాక ధాంకరతులన్
వైకుంఠమై వాడకో
త్కరసేన ద్విజరాజమాత్ర రస
విఖ్యాతిన్ మహాయోగమై
కరనారంగ సువర్ణ పత్రగతులన్
సంగ్రామమై దేవతా
తరు పారాణిమిషామృతోత్యంత
స్వస్థానంబుగన్ గానగన్. 1-42

ఈ పద్యాన్ని రెండవ పాదం [illegible] కం భాగాలను తర్వాత, [illegible], మంత్రగతులన్, తపస్థానం అని మార్చి నాడు. ఈమార్పులో 'ఉజ్జ్వల స్వస్థాన' అనేచోట తనారావికి సుయతద్యో నుండి [illegible] కం తప్పిపోయింది.

2. ఉ. సురభిరయజాదారహా! యనిమిష
తృ_రహా! యమృతాంబాలహా!
పరమసూనా ప్రహా! పాదిభా
తహా! దివజాడు ఎట్లని
సురభిరయదార, హాయనిమిష
తృ_ర, హాయమృతాంబాలా, హా
పరమసూనా ప్ర, హాపాదిభా
త మై తగి స్వర్గమయ్యోతన్. 1-48

ఇది వ్యాకారణ సిన్నితము విరజూట ఎట్ల
నవ్ అనేచోట "దివిలో టెట్లనవ్" అనే ఒక చిన్న మార్పుతో తన సొంతం చేసి కున్నాడు. అయితే యిక్కడ [illegible] సినవైతసి అనేదానికంటే "[illegible] మెన్నగా" అంటే విషయం ఇంకా ధ్వని పూర్ణంగా ఉంటేది అనిపిస్తుంది.

3. ఎత్తుగతి_

[illegible] శోభిమ[illegible] కృమ కృ
హై [illegible] మహేంద్ర మా[illegible]
వాసుదేవుని వక్షమై వన్నె [illegible]
[illegible] నైమిశారణ్య [illegible] 1-44

దీన్ని తరు_

[illegible] శోభిరాము [illegible] కృ
తై [illegible] మహేంద్రమా [illegible]
దేవు [illegible] సుతింత దెంగ
(వక్షంబని + ఎంచి)

అని మూలంలోని [illegible] శోభిరాముం చేసినాడు.

4. సీ. [illegible]
[illegible]
[illegible]

[illegible]
సమీరణర్
నగములయందు [illegible] గములందు.
1-46

[illegible] ఈ సీసంలో ఉత్తరార్థా
అన్ని యమక ద్వంద్వాలుగా ఉండగా ఈ
కవి దానిని వనముల [illegible] వనములందు, నగముల [illegible] గములందు అని ఏక సమాస ఘటితాలుగా చేసినాడు అంతే గాక ఈ పద్యంలో మూలంలో నైమిశం "[illegible]"గా ఉండగా "[illegible]"గా చేసినాడు

5. సీ. గురుచంద్రులకే గాని
గురుచంద్రులుమీగార
సద్భక్తమ [illegible] ప్రసాద విధుల
బ్రాహ్మణులకే గాని బ్రాహ్మణులను గార
తులవచర్యాతుర్య ధుర్య గతుల
[illegible] గాని [illegible] గారు
[illegible]
మనుధర్మజులకే గాని
మనుధర్మజులుగారు
ప్రతి [illegible] ధర్మ ధర్మాభిరతుల
సనుచు బుధజనులంతంత
నభినుతింప. 1-49

ఈపద్యంలో మొదటి రెండుపాదాలు ఉత్తరార్థాలతో కలిసి ఉన్నవి. ఈ కవి వాటిని త్రెంచివేసి "సద్భక్తంబు మీధా ప్రసాదవిధుల, సతతు [illegible] చర్యాతుర్య ధుర్య గతుల", అని ఉత్తరార్థాలు మార్చి పాదాలన్నీ ఒక్క తీరుగా చేసినాడు

అంతేగాక గతంలో "బుధజనులంతంత నభినుతింప" అనగా దానిని అంతంత కాదు "బుధజనులెల్లడల" అని మార్చి లోకవ్యాప్తి కావించినాడు మొదటి కవి వైఖరాన్ని-

6. సీ. [illegible]
[illegible]
[illegible]. 1-50

అని [illegible] కృతిమూలకంగా [illegible] అన్నిటను "[illegible]" [illegible] సమాపక క్రియాంతాలుగా [illegible] నాడు. అంతేగాక ఈ పద్యంలో "నైమిశ దుగ్ధ మూర్తంబు మొట్టి" అని ఉంది. ఇతడు ఈ పద్యంలో "నైమిశ దుర్గం" అనే రూప కాన్ని మార్చి దాన్నివనంగానే చెబుతూ "నైమిశవనము స్వర్గంబు" మొట్టి అని నవరించినాడు.

ఈ తర్వాత మూలంలో నైమిశంలో ప్రవహించే గంగానది వర్ణన ఉంది. అది వసుచరిత్రలోని శుక్తిమతిని తలపిస్తుంది. నైమిశంలో ఇతడు గంగానది లేదు. చక్రతీర్థం అనే ఒక పెద్ద "[illegible]" మాత్రం ఉంది.

ఉ. సిరధిలోపల నైమిశవనిన్ కురిసి
[illegible]
గీరధి సిరజోతర భగీరథులాడి
[illegible]
తేరకామల్ గదెంగిన సరిద్వరయై
త్రిపథానురోధయై
కోరివదా ప్రయై నగరసన్నుతయై
ప్రవహించి మించుచున్. 1-51

దీన్ని యితడు

ఉ. సిరధిలోపి నైమిశవనిన్ కురిసి
[illegible]
గీరధి సిరతోదర భగీరథులాడి
[illegible]
తేరకాముల్ గదెంగిన సరిద్వరమై
త్రిపథానురోధయై
కోరివదా ప్రయై నగరసన్నుతయై
ప్రవహించి మించుచున్.

"[illegible]"ని [illegible] యని, "భగీరథులాడి"ని భగీరథులాడి యని సవరించి నాడు. ఈ పద్యంలో గంగానది [illegible] అనే క్రియ కదంగిన అని సవిందుకంగా ప్రయోగింపబడింది.

భాగవత విశేషం. ఇట్టి స్వేచ్ఛానువాదాలుగా తెలుగు ఇందులో అక్కడక్కడ ఉన్నవి.

ఈ గంగావర్ణన పిమ్మట శౌనకులు పలుకునిగని-

తే. ఎవని శ్రీపాదతీర్థంబు లెల్లజనుల
పావనుల జేయు నెవ్వని భజన పరమ
పదము కృపచేయు వారి
వైభవము మాకు
తెలియ నానతి యీవె
సందియము దీఱ. 1-64

వ. అని యిట్లు పురాణశ్రవణ కుతూహలంబు అను ప్రమాణంబు లంఘించి యపూర్వంబైన మహాభాగవత వైభవంబు లానతిమ్మని యడిగినంగని అని ఈ వచనం 9 పంక్తులుంది. 1 65

ఈ కవి ఈ వచనాన్ని పూర్తిగా విడిచి పైపద్యంలోనే-

తే. ఎవని శ్రీపాదతీర్థంబు లెల్లజనుల
పావనుల జేయు నెవ్వరి భజన పరమ
పదము సాధించు వారి వైభవము మాకు
దెలియనానతి యీవెనా తెలిపెనతడు.

అని శౌనకాదులు అడగటం చివరన ఉన్న వచనానికి బదులుగా-

క. నేనై వచింపనిది మీ
మానసముల జొరదు కదను
మానవము మానక్
మానక మీరే యడిగిన
నేనది వినిపింతు వినుడు
నిశ్చయమై

అని స్వతంత్రమైన పద్యం రచించినాడు. పై పద్యంలో "ఎవ్వని భజన పరమపదము కృపచేయు" అని యుండగా దాన్ని 'పరమపదము సాధించు' అని మార్చటం గమనించదగిన విషయం. ఇది పై కవు లిద్దరికి పరమపద ప్రాప్తి విషయంలో ఉండే మతభేదాన్ని తెలుపుతుంది.

ఎఱ్ఱన కవిత్వము - జనజీవితము

—ముదిగొండ ఈశ్వరచరణ్

(గత సంచిక తరువాయి)

ఈ కవులందరూ వర్ణించింది అక్కమ్మను విషయం - రామాది అభినందన, కాని - లోపారసి చూచినప్పుడు ఎఱ్ఱయగారి రచనలో కనిపించే ఆప్యాయత - అనురాగం - అద్వితీయత తక్కినవారి రచనలో లేకపోవడం గుర్తించవచ్చు.

ఎఱ్ఱనగారి రాముడు అక్కమ్మను 'ప్రక్కన వంకమ్మనందు నుంచు' అన్నాడు. 'తత్సమ్యక్' చేర్చుకున్నాడు. 'శరము పాలిత మూర్ఖ' న్నాడు. 'మనకు నింక జయంబగు' నన్నాడు. "దురమున నెస్సగూల్చితివి దుర్దముడైన విరోధి - 'పంక్తికంధరుడును నింక గూలునని నామది నిశ్చయబుద్ధి నొంద' దన్నాడు. అన్నింటికన్నా ముఖ్యంగా 'తమ్ముడ' అని ఆప్యాయంగా పిలిచాడు. తక్కినవారిలో ఈ ఆప్యాయతపలుకులు కరుణతో చద్యాలన్న సంతోషం-కావలు వీని మొత్తంగా చంపగలనన్న ఆత్మవిశ్వాసం మాత్రమే తొణికిసలాడుతున్నాయి.

అయితే ఈ భేదం ఎందువల్ల కలిగింది? ఎఱ్ఱయగారి కాలంలో దేశాన్ని కురకం పారిపుంది కాపాడటానికి 72 మంది సామంతులతో కలిసి ప్రోలయవేమారెడ్డి

ఈవిధంగా యితడు ఇందులో ప్రతి పద్యాన్ని ఒక విభక్తి-ఒక పదం, ఒక చరణం-ఒక పాదం అన్నట్లుగా ఏదో ఒకటి మార్చి దానిపై తన ముద్రవేసి నన్నాడు. మరికొన్ని స్థలాలలో పద్యాలకు ప్రతిపద్యాలు వ్రాసినాడు. మరి కొన్ని కొత్తవి కూడా చేర్చినాడు.

ఈనాడు సైకిల్సు, స్కూటర్సు, రేడియోలు, కార్లు వంటి యంత్రవాహనాగ్రాల దొంగలు ఎక్కువైనారు. వారు వానిని దొంగిలించినప్పుడు కొందరు వాని నెంబరు ప్లేట్లు మాత్రమే మార్చగా మరికొందరు వాని రంగుకూడా మార్చుతుంటారు. ఇంకా కొందరు ఆ యంత్రాలలో మంచి భాగాలను తొలగించి నకిలీవాటిని లేదా నకిలీవాటిని తొలగించి మంచివానిలో చేర్చుతుంటూ ఉంటారు అలాగే ఈ కవి కూడ ఈ కావ్యంలో ప్రతి పద్యాన్ని ఏదో ఒక మరమ్మతు చేసినాడు. వానిలో కొన్ని అందాలను మెరుగుపెడుతూ ఉండగా మరికొన్ని దిగజార్చుతూ ఉన్నవి. కాబట్టి ఇందులో ఒక్కొక్క పద్యాన్ని తీసికొని ఈ అభినవ చోరకవి చేసిన మార్పులను చేర్పులను సమగ్రంగా చర్చిస్తూ పోతే అది ఒక సమగ్రమైన థీసిస్సే అవుతుంది.

అందుచేత నేను స్థాలీపులాకంగా ఒక ఘట్టాన్నిమాత్రం ఇందులో చూపినాను. దీన్ని సమగ్రంగా ఔచిత్యానౌచిత్యాలు గుణదోషాలు చర్చించినప్పుడు కావ్యప్రపంచానికి మరెన్నో క్రొత్త విషయాలు గూడ తెలిసే అవకాశముంది.

ఇది మూలం వేయి పద్యాల కావ్యం. ఈ కవిగారు దీన్ని తొమ్మిది వందలకు పెంచినాడు. జిజ్ఞాసువు లెవరైనా దీని ప్రశస్త్యంతరం చేసి పట్టుకుంటే ఇది వారికి ఒక Ph.D. పట్టాని ఇప్పించగలదు.

(*.*)

స్వాతంత్ర్య సమరం సాగించారు. ఆ యుద్ధంలో అతడికి తమ్ముడు-పరాక్రమవంతుడు-సాహసి-సర్వసైన్యాధిపతి అయిన మల్లారెడ్డి కొండంత అండగా ఉన్నాడు. ఆ అన్నదమ్ముల అనుబంధాన్ని ఎల్లన గారు ఇలా వర్ణించారు.

'రామునకు లక్ష్మణుడు - సు
త్రామసుతుడు ధర్మజునకు వగపౌ భ్రాత్రం
బేమెయి నెరపుదు రామెయి
హేమప్రభు గాచె మల్లవిభుడును భక్తిన్!'
— హరివంశం-అవతారిక-29

రాముడికి లక్ష్మణుడిలాగ-ధర్మరాజుకు అర్జునుడు లాగా వేమారెడ్డికి మల్లారెడ్డి తోడై-నీడై నిలిచాడు. కేవలం శత్రువుతో జరిగే యుద్ధంలో మాత్రమే కాదు. ధర్మప్రతిష్ఠాపన కోసం జరుపుతున్న జీవన పోరాటంలో కూడా!

ఇంతటితో ఊరుకోక ఈసందర్భంలో మరో పద్యం కూడా చెప్పాడు.

'బాహాదర్పమునం బ్రతిపధరణీ
పాలావలిం దోలియు
త్సాహోదగ్రుడు పోటుపల్లి గొని
సప్తద్వీప సమ్యస్తు సం
దోహంబున్ దనకిచ్చు నెచ్చెలి సముద్రం
బ్రీతి శోభించుచున్
మాహాత్మ్యంబు వహించె మల్లరథినీ
నాథుండు గాఢోద్ధతిన్!'
— హరివంశం-అవతారిక-28.

రాజకీయంగాను-ఆర్థికంగాను- యుద్ధతంత్రరీత్యా పోటుపల్లి రేవు ఆరోజుల్లో చాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నది. అది ఎవరి చేతుల్లో ఉంటే వారు తూర్పు సముద్రం మీద వర్తకానికి అధిపతులౌతారు. విదేశాలతో సంబంధాలు పెంచుకోగలుగుతారు. అందువల్ల ఆ రేవుపట్టణం కోసం ఎన్నో యుద్ధాలు జరిగాయి. అది ఎన్నో చేతులు మారింది.

కాకతి ప్రతాపరుద్రుని జయించిన తర్వాత ఆ రేవును తురుష్కులు ఆక్రమించుకున్నారు. దానివల్ల వారికి ఎన్నో లాభాలు కలిగాయి.

దేశవిముక్తి కోసం పోరాడుతున్న స్వాతంత్ర్య యోధులకు ఆ రేవును చేజిక్కించుకోవడం ఒక ప్రధాన అవసరమైంది. అయితే దానిని పాలిస్తున్న తురుష్క సేనాధిపతి అల్లాఉద్దీన్ కలియుగ రావణుడు, అసహాయ శూరుడు. యుద్ధతంత్ర నిపుణుడు అతడితో యుద్ధానికి తలపడడం కోరి కోరి మృత్యువును ఆహ్వానించడమే!

అలాంటి సమయంలో అతితక్కువ సేనలతో - అతితక్కువ వ్యవధిలో ఆ రేవును జయించడానికి పూనుకున్నాడు మల్లారెడ్డి. పూనుకోవడమే కాదు జయించి, అల్లా ఉద్దీను తలగొట్టి అన్నగారికి మొదటి కానుక చెల్లించాడు.

ఆ ఆనంద సమయంలో వేమన్న ఎల్లనగారు వర్ణించిన రామున్నలాగే తమ్ముడ్ని చేబట్టి కౌగలించి 'ఇక మధ్యాంధ్ర దేశాన్ని తురకల బారినుండి జయించగలమన్న నమ్మకం కుదిరింది' అని ఉంటాడు. నిజానికి ఆ వేమన్నను చూసే తన రామన్నను తీర్చిదిద్దాడు ఎల్లన్న.

పై రామాయణ పద్యాలలో రాముడు-లక్ష్మణుడు-ఇంద్రజిత్తు అనే పేర్లను తీసివేసి వేమన్న మల్లన్న - అల్లాఉద్దీన్ అని మార్చుకుంటే అక్షరాలా అతికిపోతాయి.

ఇంతేకాదు ఎల్లనగారి పద్యాలలో మరో విశేషం కూడా ఉంది.

'పదశముఖున్ దోర్వీర్య మొప్పారగా వనిలో గూల్చెద' నంటున్నాడు భాస్కర రాముడు.

రంగనాథ రాముడు 'నాచేత జచ్చు నింక పటుశౌర్యధనుడైన పంక్తికంధరుడు' అంటే-

మొల్ల రాముడు 'నాచేత దశముఖుడను నీచుడు తెగుటెల్ల నిజము' అన్నాడు.

ఇక విశ్వనాథ రాముడు పెదవినే విప్పలేదు.

ఎల్లనగారి రాముడు మాత్రం 'మరణమున లెస్సగూల్చితిని దుర్ధముడైనవిరోధి-పంక్తికంధరుడును నింకగూలునని నామది నిశ్చయబుద్ధి నొందదన్', 'మనకు నింక జయంబగు' నన్నాడు.

పై ముగ్గురి రాముడు రావణుడిని 'నేను చంపుతాను' అనగా ఎల్లయగారి రాముడు 'రావణుడు చస్తాడని - మనకు జయం కలుగుతుందని నాకు నమ్మకం కుదిరింది' అన్నాడేకాని 'నేను చంపుతాను' అనలేదు ఎల్లనగారు ఈవిధంగా వ్రాయడంలో ఒకగొప్ప రాజనీతి విశేషం ఉంది.

నిజానికి అందరూ చెప్పుకునేది రాముడు రావణుడిని చంపాడని. ఇది పాక్షిక సత్యం మాత్రమే. రావణవధకు రాముడు-లక్ష్మణుడు-సుగ్రీవుడు - విభీషణుడు-అసంఖ్యాక వానరసేన - అన్నింటికన్నా ముఖ్యంగా ధర్మం కారణమయ్యాయి.

అలాగే పోటుపల్లిని మల్లారెడ్డి జయించాడనడం కేవలం ఔపచారికం మాత్రమే! అతడి వెనకాల వేమారెడ్డి-72 మంది నాయకులు-ప్రజలు- స్వాతంత్ర్య పిపాస-ధర్మనిష్ఠ ఉన్నాయి.

రాజనీతి చతురుడైన నాయకుడెప్పుడూ 'నేను చేశాను - నేను చేస్తాను' అనరాదు.' మనం చేశాం-ఇది మన సమిష్టి విజయం-ఇది మనందరి కృషిఫలం' అనాలి, ముఖ్యంగా ఎవరికి వారుగా చీలిపోయి సర్వతంత్ర స్వతంత్రులుగా బ్రతుకుతున్న

ప్రథమాంధ్ర పరిశోధకుడు - సింగన

—డా॥ జి. యస్. భాస్కర్

తెలుగు సాహిత్యంలో ప్రప్రథమ సంకలన గ్రంథం మడికి సింగన సకల నీతి సమ్మతం. గ్రంథ నామాన్నిబట్టే ఏతద్విషయానికి చెందిందో గ్రహించవచ్చు. సింగన నీతికే ప్రధాన ప్రవృత్తిగా చేసుకొని ఈ గ్రంథాన్ని ఎందుకు కూర్పు చేసాడో 'నీతిసారం' నుంచి ఉటంకించిన 'నీతిశాస్త్ర ప్రశంస' వలన తెలుస్తుంది

ఉ॥ "నయమార్గంబున లక్ష్మి, లక్ష్మి
గలచో నానాజనుల ముండు వి
శ్వాసము వచ్చు వర ధర్మవృత్తిః
నిజస్థానంబు తన్మూలమై
జయా మెల్లప్పుడు మల్లసిల్లు
ప్రవిజగత్యం పేర్మియై కావునన్
నయశాస్త్రంబె వివేక ధన్యులకు
లెంతారెన్న మెల్లప్పుడున్" (33)

సింగన తన గ్రంథాన్ని ప్రబంధంగా సంశోధించాడు. సకల నీతుల విషయ విభాగం చేసాడు మధ్యమధ్యలో "అట్టి రొండ, అది రొట్టనిన ఇంక విష్ణుప్రయోగ పరీక్షణంబును దమ్మాలంబున యాత్మ రక్షణ కర్యాగమ విశేష పరీక్షా విధానంబును చెప్పితనిన, కేవాచిత్రంబున వర్ణించును" మొదలయిన చిన్నచిన్న వచనాలు విషయానుక్రమణికకి అనుకూలంగా రచించాడు.

సింగన తన గ్రంథాన్ని పద్యగద్యాలతో సంకలితం చేసాడు. చంపూ రచన మాదిరిగ కూర్పు చేసాడు. కాని వచనాలలో కూడ నీతిసంబంధి విషయాలు ఉండడమే దీనికి కారణం.

సింగన పేర్కొనినట్టుగా ఈ గ్రంథం సకల నీతులను స్పృశించినది కాదు. ఇందులో రాజనీతి ప్రధానంగా ఉంది. రాచరిక లక్షణము, బ్రాహ్మణాచారము, పురోహిత నీతి, యాజ్ఞవల్క్యము, జ్యోతిష వేదం, విద్యాంగములు [illegible] అంశాలకు చెందిన నీతులు కొన్ని విశేషంగా కన్పిస్తాయి. 17 గ్రంథాలనుండి వివిధ నీతులకు సంబంధించిన పద్యాలను ఏరి కోరి ప్రామాణికంగానే ప్రాయించాడు.

గ్రంథం కూర్పులో విషయానికే ప్రాధాన్యం ఇచ్చాడు. కవులకుగాని, గ్రంథాల కాలక్రమానికిగాని ప్రాధాన్యం ఇవ్వలేదు. నీతిశాస్త్ర ప్రశంస అనే అంశంలో నీతిసారము, ముద్రామాత్యము, పంచతంత్రి, నీతి తారావళి, కామందకము, పురుషార్థసారము, సభాపర్వము, మదీయము అనే గ్రంథాలన్నింటిలో కొన్ని పద్యాలు ఉన్నాయి. ఇందులో సభాపర్వం, మదీయం అనేవి గ్రంథనామాలు కావు. ఒకటి భారత భాగం అయితే రెండోది తాను స్వయంగా వ్రాసినది. ఇందులో "నయమార్గంబున" అనేది మొదటి పద్యం. తక్కినవి 34, 35, 36, 37, 38, 39, 40 సంఖ్యలుగల పద్యాలు ముద్రామాత్యంలోని పద్యాలకు మధ్యలో పంచతంత్రిలోని పద్యాన్ని పొందుపరిచాడు. నీతివైశిష్ట్యం మొదటి మూడు పద్యాల్లో చెప్పబడింది 36వ పద్యం (ఆయుదు [illegible]) నీతివైశిష్ట్యానికిగాని, ఏదో ఒక అంశాన్ని [illegible] చెప్పిందికాదు. 37వ పద్యం (నిత్యవైమిత్రిక [illegible]) అటువంటిదే. ఒకటి అనుష్ఠానానికి ఉపయోగపడేది. రెండోది ఏ రాజు పట్టాన నీతిని ప్రవర్తించాలనేది విషయం. 38వ పద్యం (అరయగ శబ్దశాసను) పలు గ్రంథాల్లో సంకల్పానుసారంగా చెప్పిన నీతులన్నిటిని [illegible] విషయం. మళ్ళీ ముద్రామాత్యంలోని నీతిశాస్త్ర ప్రాధాన్యాన్ని ఉగ్గడించే రెండు పద్యాలు ఉటంకించాడు.

"ఈ రీతి దుర్గ భూంచా
గారాగ్ర [illegible] ద్వార [illegible]
గార [illegible]
సారత [illegible]

(11వ పేజీ తరువాయి)

72 మంది నాయకులను ఒక్కరాతి మీద నడపాల్సిన బాధ్యతగల శేమారెడ్డి అసలు అనకూడదు. అప్పుడే అతడి అనుచరులకు ఉత్సాహం కలుగుతుంది. నాయకుడి మీద విశ్వాసం-అభిమానం పెరుగుతాయి.

నిత్యం మల్లారెడ్డితో సన్నిహితంగా ఉన్న ఎఱ్ఱనగారు ఆ సోదరుల సంభాషణను-వ్యక్తిత్వాలను అవగింపు చేసుకొని తన కావ్యంలో నిబంధించాడు.

మరో విశేషం కూడా ఉంది ఎఱ్ఱనగారికి మల్లారెడ్డి మిత్రుడు. ఆప్తుడు. అతనితో ఆతని శేమారెడ్డి ఆస్థానంలోకి ప్రవేశం లభించింది. ఈ సత్యాన్ని శేమారెడ్డి హరివంశం అవతారికలో చాలా ఘనంగా చెప్పుకున్నాడు.

'నాతమ్ముండు ఘనుండు మల్లరథినీ
నాథుండు విన్నాతత
శ్రీ తోడన్ సమపేయ కేళి
రొలమింకేపట్టి మాకిచ్చుటన్.'
—అవతారిక - 39

(సశేషం)

అని ముగించాడు. ఇది సింగన వ్రాసిన పద్యం. పై పూర్వకవుల సింగన గ్రంథం పూర్తి విషయంలో అనుసరించిన నీతి కూడా విశదమవుతుంది. పరిశోధనలో పోకడ తీరుకే ప్రాధాన్యంగాని కాలక్రమానికి కాదు. విషయానుక్రమం కూడా తప్పక పాటించవలసిన విషయం. ఈ రెండింటి విషయంలో ఈ గ్రంథం ముద్దు తునకగా నిలుస్తుంది.

గ్రంథాదిలో కవి స్వగుణ విశేషాల్ని చెప్పాడు. తదుపరి నీతిశాస్త్రమే సంకలన వస్తువుగా ఎందుకు స్వీకరించాలనేది వివరించాడు. రాజనీతి ప్రధానమైన ఈ గ్రంథంలో రాజునే ప్రాథమిక వస్తువుగా స్వీకరించలేదు. రాజ్యానికి, రాజ్యాంగానికి ప్రధాన వస్తువు దుర్గ సంరక్షణ. దానినే ప్రథమాంశంగా స్వీకరించాడు. తదుపరి వస్తువు రాజాజ్ఞ పాలన. ఈ విషయాన్ని సరిగా గమనించకపోతే పరిపాలన కంటకంగా మారుతుంది. బలవంతులను బలహీనుల్ని హింసిస్తారు. అటుపిమ్మట రాజగుణాలు, అవగుణాలు చెప్పాడు. రాజబంధువులను గురించి వివరించాడు. అంగీకరించి విడుచుట అనే అంశాన్ని స్పృశించాడు. రాజు ఒకరిని ఆదరించి, నిరాదరణకు గురి చేయకూడదనే విషయం ఇది. ప్రథమాశ్వాస వస్తువు అంతా రాజనీతిపరంగానే నడిచింది.

ప్రథమాశ్వాస ప్రాథమిక వస్తువు దుర్గ సంరక్షణ చెప్పడానికిగల కారణం, దుర్గం కట్టుదిట్టంగా ఉంటే రాజు క్షేమంగా ఉంటాడని. రాజు ఉండగానే సరిగాదు. అతని పరివారము, ఆ రాజ్యంలోని ప్రజలు రాజాజ్ఞ బద్ధులుగా ఉండాలని (ఉన్నాడని) రాజుకి మంచి గుణాలతోపాటు అవగుణాలు కూడా ఉంటాయి. కాని గుణసంపన్నుడై ఉండాలని (ఉన్నాడని), రాజు నీతిని ప్రదర్శించాలని (ప్రదర్శించాడని), ఆదరించిన వారికి నిరాదరణకు గురిచేయకూడదని (అలా నిరాదరణకు గురిచేయలేదని) అవసరం విషయంలో జాగరూకుడై ఉండాలని (ఉన్నాడని) భావించాలి. ఇది ప్రథమాశ్వాస వస్తువులోని ఏకైక తాత్పర్యంగా భావించవచ్చు.

ప్రథమాశ్వాసంలోనే రాజాదాయ వ్యయప్రకారము అని కొన్ని నీతులు పేర్కొన్నాడు. ద్వితీయాశ్వాస ఆరంభంలో కరణకృత్య నీతులు కొన్నిటిని పేర్కొన్నాడు. ఆదాయ వ్యయాల విషయంలో రాజు, కరణం పరిశుద్ధులు ఏవిధంగా ఉండాలనేది తెలుస్తుంది. ఇలా పలు రకాల రాజనీతులు సూత్రీగా అమర్చడంలో ఒక అపూర్వ పద్ధతిని అవలంబించాడు.

నీతికి సంబంధించిన అంశాలని సంకలనం చేస్తూ రాజనీతి అనే ఏకాంశాన్నే సింగన ప్రధానాంశంగా ఎంచుకున్నాడు. అటువంటప్పుడు రాజవర్ణనతోగాని, రాజనీతితోగాని గ్రంథం ప్రారంభం కావాలి. కాని దుర్గ సంరక్షణతో ప్రారంభించాడు.

ఉ. అరసి రాజకంబు ప్రజావళికెల్ల
నివాసమయ్యె ధం
దారములన్ బలంబుఁ బ్రకటంబుగఁ
దాఁచఁగ వోలు దుర్గమే
దూరముచిక్కఁ జేలఁ బరిపూర్తిగ
వానికి వస్త్రరై ప్రబల్
భూరి ధనంబు నూర్జరద వోలునె
కాద నిజాధరక్షకున్ (కామందకము)

ఇది పురవర్ణనకి మారుగా కూర్చబడి. లేకపోతే దుర్గ సంరక్షణమే సకల నీతి సమ్మతంలో ప్రథమ నీతిగా చెప్పవలసిన పని లేదు. ఇంచుమించు కవులందరూ పురవర్ణనతోనే కథాప్రారంభం చేస్తారు. తదుపరి పరిఖ, కోట, గుర్రాలు, ఏనుగులు, ఉద్యానవనాలు, పుష్పలావికలు మొదలైనవి వర్ణిస్తారు. పురవర్ణనలో కూడా విషయానికి కాక సౌందర్యానికే ప్రాధాన్యం ఇస్తారు. ఉదాత్తమైన కార్యక్రమాలు, చిత్రశాలలు, పత్రచారు గోపురములు, మహోన్నత సంపదతో, దురాసదమై ఉండటంచే ఆ పురాన్ని నిర్మించడానికిగల అంతర్యం రక్షణని ఉద్దేశించే. కాబట్టి సింగన పురవర్ణనకి మారుగా దుర్గ సంరక్షణని ప్రాథమిక వస్తువుగా ఎంచుకున్నాడు.

సింగన సకలనీతి సమ్మతంలోని వచన రచనల్ని పరిశీలిస్తే, వచన రచనా విధానం, వినియోగం, ప్రాధాన్యం, పరిణామం మొదలైన ఎన్నో అంశాలు తెలుస్తాయి.

"మఱియు పరనాథుం డొక్క పని యిచ్చెదనని యాసఁ జూపి కాలయాపనంబుఁ జేయుం దివిరి తవిలిన యభిమానియును, దాఁ జేయు తలపడనిన పని యిరెండు గాదించెనని మిథ్యాదూషణంబు సేయనోపిన యతండును... నిమిత్తంబు లేక పెడలబాటు పడ్డ యతండును, సభాజిత భాగార్హుండును, స్వాత్రద్రవ్యకళత్రుండైన భోగాభిలాషుండును, పరీక్షణుండును, బహిష్కృతుండును నన నివ్విధ మెప్పించిన యిన్ని తెరంగులవారలును శ్రేయార్థులుగా చెనంగవలయు" (సకల నీతి సమ్మతము-609)

సప్తాంగ నిరూపణలో భేదోపాయానికి చెందినది వచనం. కామందకంలోది. దీనిలో క్రోధవర్గానికి చెందిన ఏడుగురిని, భీతవర్గానికి చెందిన ముగ్గురిని, మాని వర్గానికి చెందిన ముగ్గురిని, మొత్తం పదకొండుమందిని సంఘటనాత్మకంగా చెప్పాడు. వీరందరిని రాజు భేదోపాయం చేత వశం చేసుకోవాలి. ఇది విషయ ప్రధానమైనది. కాబట్టి వచనమే ఉప

యంత్రంలోని పద్యం కాదు. వాస్తవంగా పద్యాలు చదివేటప్పుడు వీనిలో విషయం అంతా సమకూరడమే విషయాలంకారాలకీ అవకాశం ఏర్పడుతుంది. ఎన్నివిధాలుగా, ఎన్ని వర్ణాలుగా చెప్పినా వీరందరూ భేదాభేదాలు కల్పితులు. భేదాభేదంలో చూడకలిగినవారికందరికీ అభేదాంశంగా గుర్తించడమే మేలు. అంటే సుందరోష్ఠ చిత్రమైన వచన రచన జరిగింది.

అష్టావధానం అనే శీర్షికలో సింగన కొన్ని గద్యపద్యాలని చేర్చినాడు. దానిలో 'మంత్రరక్షాకార్యము' అనే వచనం (785) ఒకటి. దీనిలో రహస్య కార్యసమాలోచనలో రాజు అనుసరించవలసిన విధానం దృష్టాంతాలతోసహా చెప్పబడింది. దీనిలో కూడా విషయానికే ప్రాధాన్యం. ఇది చిన్నయసూరి నీతి చంద్రిక రచనాశైలిని జ్ఞప్తికి తెస్తుంది. ఎన్నో సూక్తులు ప్రయోగింపబడ్డాయి. లౌకికాలైన సూక్తుల్ని వచనాల్లో చెప్పడమనేది చిన్నయసూరి భారతంలో కన్పిస్తుంది.

ప్రయాణ ప్రకరణ పరీక్ష అనే శీర్షికలో చెప్పబడిన వచనంలో (985) యుద్ధనీతి చెప్పబడింది. ఇది యుద్ధం జరగడానికి పూర్వవస్తువు. వ్యూహరచనవంటిది. ఇటువంటి విషయాన్ని చెప్పేటప్పుడు కూడా వచనం వినియోగం, కావ్య సముచితమైనదే. తిక్కనగారు కూడా యుద్ధాన్ని వర్ణించే సందర్భంలో వ్యూహరచనని గురించి చెప్పేటప్పుడు వచనాన్నే గ్రహించాడు.

సకలనీతిసమ్మతంలో వచన భాగాలు సంస్కృతమార్గంలో ఉండడమే కాక, మౌక్తిక ప్రయోగాలుగానే కన్పిస్తాయి. వచనం ప్రారంభంలోను, అంతంలోను అనుప్రాసాన్ని పాటించే లక్షణం వినియోగం ఉంది. వాక్యసముదాయంగా వచ గొట్టడానికి వీలున్న కృతికి కావాలని, విరామస్థానాలు లేవు. దీనికి కారణాలు మౌలికాలుగా ఊహించవచ్చు.

సీ॥ "ధీరత మూరియుక రూపమున బందక
వెలవక దేహంబు విడిచిరాక
సదమున బెట్టక నిపోటమున బోక
తరువాయి వప్పక వదలిరాక"
(807)

పాదకలితంగా చెప్తున్నప్పుడు పూర సార్థసారం నుండి సంగ్రహించిన పద్యం ఇది. విరామస్థానాన్ని పాటిస్తే తర్వాతి వాక్యంగరు. డకపోవచ్చు దీలోపాన్ని సరిచేసుకోవటానికే విరామస్థానాలు పాటించి ఉండకపోవచ్చు. కాని నిశ్చయాభిప్రాయంగా నిర్ణయించలేం.

మడికి సింగన తండ్రి అయ్యలమంత్రి. ఇతడు 1840-1867 మధ్యప్రాంతం. రాజమహేంద్రవరం రాజధాని చేసికొని పరిపాలన చేసిన దొడ్డయ్య అనపోతానాయనిడికి మంత్రి. ఇతని తాత అల్లాడ భూపతి కూడా ఒక అగ్రహారానికి ప్రభువే. సింగన పూర్వులు రాచరిక వ్యవస్థలో తలపండినవారు. కాబట్టి రాజనీతిని ప్రధానాంశంగా చేసికొని ఒక సంకలనం (కావ్య) చేయడంలో అతిశయోక్తి లేదు.

సింగన కావ్యచేసిన సకలనీతి సమ్మతంలో అతడు స్వయంగా వ్రాసిన గద్యపద్యాలు 39 మాత్రమే. తక్కిన 900 పైచిలుకు గద్యపద్యాలన్నీ ఇతర గ్రంథాలనుండి గ్రహించినవే. ఈ గ్రంథాన్ని రాజనీతి సర్వస్వంగా చెప్పవచ్చు. విషయాలని విభాగిస్తూ, సూత్రం గ్రంథాన్నంతటినీ అధ్యాయాలుగా విభాగించి, చక్కని కూర్పుతో కావ్యచేసిన ఈ గ్రంథం పరిశోధనకి త్వాన్ని-కలిగించినందులో సందేహం లేదు.

ఆనాడు అమూల్యరత్నాలవంటి గ్రంథం ఇది. అనంతర కవులకు ఈ గ్రంథం ప్రమాణం చాలా ఉంది. తెలుగు సాహిత్యంలో సంకలనాలకి మార్గదర్శకం అయింది. ఆధునికులు దీనిలోని పద్యాలను దృష్టాంతాలుగా ఎన్నుకున్నారు. ప్రబంధ మణిభూషణకర్త ఎవరో తెలియదు కాని అతని గ్రంథాంతంలో, మడికి సింగన గ్రంథాదిలో సంకలన వైశిష్ట్యం గురించి చెప్పిన పద్యాన్ని యథాతథంగా ఫలశ్రుతిలో చేర్చాడు. అనంతర సంకలన కర్తలు దీనిలోని పద్యాలను చాలావాటిని ఎన్నుకున్నారు. ఈ గ్రంథంనుండి అనుపలబ్ధ గ్రంథాల్లోని పద్యాలు ఎన్నో తెలుస్తున్నాయి.

సింగన కేవలం సంకలన రచనకేకాక జ్ఞాన వాసిష్ఠరామాయణ రచనలో తెలుగులో వేదాంత వాఙ్మయానికి కూడా శ్రీకారం చుట్టాడు. విలువమానమైన కృషి చేసాడు. అందుచేతనే ప్రాతస్మరణీయులు శ్రీ నిడదవోలు వారు ప్రథమాంధ్ర వచో ధకుడిగా అభివర్ణించారు.

• • •

డా॥ యస్. భాస్కరరావు,
తెలుగు విశ్వవిద్యాలయం,
బొమ్మూరు.

0...0

శ్రీ కనకదుర్గానందలహరీ -
శ్రీ శంకర భగవత్పాదకృతము

—శ్రీ చిర్రావూరి శ్రీరామశర్మ

౧౬

శ్లో. పురాణాతీరంగం పులకనికరం బైః
పరివృతం
మునిబ్రాహ్మైర్ధ్యాతం మునిశయనం
కల్పద్రుమనిభమ్ ।
శ్రయంతశ్చానందం విదధతి పోశా
ఇవ చిరం
కటాక్షస్తే శార్వాణ్యయి
కనకదుర్గే భగవతి!

మ. పులకోద్యానవిశాలు, మౌని
హృదయాంభోజాంతరోపాసితుల్
కలితాయుక్త సురద్రుమోపమ
నిజాంగ ప్రాభవ శ్రీయుతుల్
అలపోకంబునతోషి జాట్టుగదే!
నీవా చూపులాన్నా తమకున్
కలితంచేసెనుకంప నింపగదవే
కల్యాణి! దుర్గాంబికా!

౧౭

శ్లో. హరిబ్రహ్మేంద్రాద్యైః ప్రణతివిధ
గీర్వాణనిచయైః
పరిష్కృత్యాపాదద్వయమిద
మరమ్యబ్రహ్మాణీభిః ।
సుమప్రైరాశాభ్యాస్పృశం
కుభదాయద్విశ్వాసకయా
కటాక్షస్తే శార్వాణ్యయి
కనకదుర్గే! భగవతి!

శా. దేవేంద్రాద్యులు తైక పద్మనిధి
దేవేంద్రాదుల కోటల్
...పక్షి పరిష్కృతాని మకుటే
... ...
శ్రీకృష్ణుంబుతో కటాక్షముల్
జితములన్ గోరెడో
తావృద్ధృష్టిం బాపయుంబరప్రభా
శక్త్యా! దుర్గాంబికా!

౧౮

శ్లో. విరించిర్యద్యోగా ద్విరచయతి
లోకాన్ ప్రతిదినం
విధత్తే యత్సంగో విభవమకళాం
రక్షణవిధిమ్ ।
యలాటాక్షో దక్షో భవతి
సంహారకరణే
కటాక్షస్తే శార్వాణ్యయి
కనకదుర్గే! భగవతి!

శా. ఏదృష్టింగని బ్రహ్మలోకములు
దా సృష్టించునుగా దక్షుడో,
శ్రీపతి సర్వలోకముల
రక్షింపంగ దా శక్తుడో
అక్షాధ్వరనాశకుం డథుడు
సంహారయున్ దక్షుడో
తావృద్ధృష్టిం బాపయుంబరప్రభా
శక్త్యా దుర్గాంబికా!

౧౯

శ్లో. ఉరోభాగే కంఠోర్వ్యకచభర
నీలోత్పలతరే
ప్రణీం సంగృహ్ణంతో హ్యగమదరః
ఫాలఫలకే ।
శిరోగ్రే గంగాయాం రవిదుహితృ
సందేహ జనకాః
కటాక్షస్తే శార్వాణ్యయి
కనకదుర్గే భగవతి!

మ. ఎదనీలాంబుజమాల భక్తోత్పలముల్
శ్రీమాలికాతారలై
నుదుటన్ కస్తురిరూపముం బడయు
చున్ మూర్ధాగ్ర గంగామునో
పదిలోగన్ యమునాపాని ప్రభను
సంధానించు నీ చూపులే
ష్ట పదార్థింబుగ పాపయుంబరప్ర
మంభోజాక్షి దుర్గాంబికా!

౨౦

శ్లో. సుధీయః శ్రీలీలాహరణ
పటుపాటచ్చరమితి
కృపాపాంగాకరం ప్రణివిదం
నీలోత్పలమిత
తదర్ధ్యర్థం యాతా స్వపాత
నిజస్థైర్యకలితాః
కటాక్షస్తే శార్వాణ్యయి
కనకదుర్గే! భగవతి!

శా. నా కాంతిన్ హరియించు దొంగయని
కర్ణాంతోత్పలంబున్ తగన్
నీకన్ బట్టగ నెంచి శీఘ్రగతికై
వెన్నాడెనా సొప్ప నీ
శ్రీకాంతాక్షి యుగమ్ము స్థైర్యమహిమ
శ్రీగురుదుటం బాదనో
శ్రీకంఠేశ్వరి నన్ను గాంచవె దయన్
సేవ్యాంఘ్రి దుర్గాంబికా!

౨౧

శ్లో. కళంకీమాత్రాసిత్తపహతి కృశతాం
నిత్యజడ ఇ
త్యముం చంద్రం హిత్వా తవ వదన
చంద్రాశ్రితమిదమ్ ।
స్థితం శీతం శీతద్యుతిరయమితి నయ్యో
నయనయో
ర్యుగం చాకోరీకేస్వత!
కనకదుర్గే! భగవతి!

(సశేషం)

వసుచరిత్రము - ఒక పరిశీలనము - II

—డా॥ చిర్రావూరి శ్రీరామశర్మ

(1-7-91 సంచిక తరువాయి)

పలువురు పరిశీలకులు, విమర్శకులు వసుచరిత్రమును మహోత్కృష్ట కావ్యమనుటలో వారు చూపిన హేతువులనుబట్టి యుక్తాయుక్తతలను పరిశీలింపవలసియుండును. వానినిగూర్చి విచారణము ఆ యా విమర్శగ్రంథము లాధారముగా చేసికొని చేయవలసియుండును. ప్రకృతమున ఇందు పూర్వమున జూపబడిన దోషముల నాధారముగా చేసికొని ఇందలి ఉత్తమ కావ్యత్వమును సమీక్షింతము. ఇంతటి విమర్శ పెట్టుకొన్నను ఇందు జూపబడిన దోషములు దోషములేనా? దోషాభాసములా అని పరిశీలింపవలెను. ఇందు ప్రధానముగా దోషములుగా ఎంచబడిన విషయములివి.

1) ధర్మోపదేశము వ్యంజనా వ్యాపారము ద్వారమునైనను సూచింపబడలేదు.

2) అవివాహిత మిథున సంతతిని నాయకుడు పరిణయమాడుట యుక్తమా?

3) వసురాజు చరితము పుణ్యశ్లోక కీర్తనమగునా?

4) వర్మసచివుని అసత్యకథనము దోషయుక్తము గాదా?

5) 21 లేక అధిక వయోభేదము నాయికానాయకులయెడ అనుచితము గాదా?

6) యతిభంగములు.

7) ప్రతి పద్యశ్లేషము అందునను అప్రకృతశ్లేష రసభంగకము గాదా? అప్రకృతశ్లేషవల ప్రయోజనమేమి?

ఈవి విషయము విచారింపవలసియున్నవి. క్రమముగ విచారింతము.

1. ఇందు ధర్మోపదేశము లేదనుట అవిచారిత రమణీయము. శుక్తిమతిని బలాత్కరించు కోలాహలుని శాసించుట, లేదా నది నుపరోధించు పర్వతమును తొలగించి జలబాధితులను రక్షించుట ఏవిధముగ జూచినను ప్రభువుయొక్క ప్రజాసంరక్షణ కర్తవ్యమును ఆర్తత్రాణపరాయణతను వ్యంజనా వ్యాపార ద్వారమున కర్తవ్యములుగా ఉపదేశించుచున్నవి. దానిచే ఇంద్రుడు సంతోషించుట విమానము నిచ్చుట మొదలగువానిచే ప్రజాపరిపాలన రూపధర్మము దేవతల తోషమునకు కారణమనుటకూడ నిరూపింపబడినది. పురరాజవర్ణనాదులయందు ధర్మ మభివ్యక్తమగుచునేయున్నది. ఉదా ఉత్తరాయణమును వర్ణించుచు 'దోషాకరకాంతి' శిక్షించుటకై 'అరవిందాప్తుడు' దక్షిణదిక్కు నతయమునుగూడ విడిచి ఉత్తరదిక్కునకు వచ్చెననుట- దోషి పారిపోయెనుగదా యని ఉపేక్షించుట యుక్తముగాదు. దానిని బట్టి శిక్షింపవలసినదే అను ధర్మమును సూచించును. ఈ తీరుగా పరిశీలించినచో వసుచరిత్రమున ధర్మము వ్యంజనావ్యాపారముచేనైనను సూచింపబడలేదనుట యుక్తము గాదు.

2. అవివాహితుల సంతతిని స్వీకరింపవచ్చునా? యనునది రెండవది. సర్వులకు ధర్మము శిరోధార్యమే. ఎవరికి ఏది విధింపబడెనో అది వారికి ధర్మము. ధర్మశాస్త్రము మనుష్యుల నుద్దేశించి విధింపబడినదిగాని నదీపర్వతాదుల నుద్దేశించి కాదు. ఇచ్చట నదీపర్వతములు జడములు గావు. తదధిష్ఠానదేవతలుగూడ మానవులు గారు. దేవతలు గాపులైయుందురు. దేవతలీ మానవధర్మములకు బద్ధులు గారు. 'శాస్త్రం తు మనుష్యాధికారకమ్' అని స్మృతి నిర్ణయము. కావున వారికి వివాహము సయ్యునా? లేదా? అవివాహిత మిథున సంతతి ధర్మసంతతి యగునా? అను ప్రశ్నలీ ప్రకరణమున కావులేవు. వివాహాది సంస్కారములు దేవతల నుద్దేశించి విధింపబడనందున తజ్జాత సంతతి యీ అధర్మసంతతి గా చెరదు. బలాత్కారము దోషమే అది ప్రాణిమాత్రమునకు సంబంధించినది. కావుననే వసురాజు కోలాహలుని పదాగ్రమున మీటుట ద్వారా శిక్షించినట్లు చెప్పబడినది. గాన ఇంత ధర్మశంక ధర్మశాస్త్రతత్త్వ మెఱుంగకుండుటచే మాత్రమే కలుగును. వాస్తవమున ఇందధర్మము గన్పట్టదు. అంతేగాక-

మాత్వాపిత్వాచ ధాత్వాచ ప్రోక్తస్త్రీం
యదతీం కృపాత్ ।
ప్రవిత్యా కన్యాహరణం రాక్షసో
విధిరుచ్యతే ॥

అను వచనము ననుసరించి శుక్తిమతీ కోలాహలుల వివాహమున కేవల రాక్షస వివాహ మనదగును. అట్టి వివాహము "పంచానాం తు త్రయోధర్మ్యాః" అను నెడ ప్రాజాపత్య గాంధర్వ రాక్షసములు ధర్మ్యములుగా గ్రహింపబడినందున వారి సంతతి అగ్రాహ్యముగాదు. అత్యుపగమవాదము ననుసరించి ఏకొద్ది దోషమో యుండుననుకొనువారు "స్త్రీరత్నం దుష్కులాదపి" అను ధర్మవచనముగూడ స్మరింపవలసియుండును. ఈవిధమైన విధానము చేత లోకవ్యవహారమున లోకదుష్టమగుటచే నింద్యమే కాని దృష్టితో చూచినచో లోకదుష్టముగూడ గాదందులకు గ్రాహ్యములగుటలో సంశయములేదు.

3) వసుచరిత్రలోని వసురాజు చరితము పుణ్యశ్లోక కీర్తన మగునా? అనునది మూడవది. ఆర్షేయ-పౌరుషేయ-కావ్యాదిక గ్రంథములలో నాయకుడు అతని గుణకీర్తనములవలన కలుగు ఫలములో తారతమ్యము లుండవచ్చునుగాని పౌరుషేయమో, కల్పితకథాకీర్తనమో అయినంతమాత్రమున ఉత్తమచరిత కీర్తనము అఫలము గానేరదు. ఇక వసుచరిత్రమున గల వసురాజచరితము సమూలమే గాని అమూలము గాదు. ఋషిశాపవశమున జన్మించి ఇన్ద్రదత్తవిమానచే ఉపరిచర వసువనుటమూలమున గలదియే. భారతమున స్వల్పచరితమైనను వసురాజు గుణగణములు స్కాందమున వైష్ణవఖండ పంచమాధ్యాయమంతయు వ్యాసభట్టారకునిచే వర్ణింపబడినది. అందే 8వ అధ్యాయమున భారతగాథ విస్తృతముగా వర్ణింపబడినది. మిగిలిన కావ్యములందుకంటె కల్పనావైచిత్రి ఉన్నమాట వాస్తవమైనను ఆ కల్పనకూడ తత్త్వజ్ఞులకు ధర్మమాబద్ధముగా గోచరించుచున్నది. కావ్యము కేవల చరిత్ర జ్ఞానజనకము కారాదా గావున కవికల్పన మున్నను పుణ్యశ్లోకుడగు నాయకునకు అంగమై పాపాపనోదకము గా గలదు. కావున వసుచరిత్రమందలి వసురాజకీర్తనము పుణ్యశ్లోక కీర్తన మగుటలో విప్రతిపత్తి గన్పట్టకున్నది.

4. నర్మసచివుని మాటలలో అసత్యము దోషము గాదా? అనునది నాల్గవ విషయము. సత్యవచనము రెండు విధములు. ఒకటి సత్యవ్రత దీక్ష. ఇందు ప్రయోజన మున్నను లేకున్నను సత్యమునే పలికి తీరవలెను. ఇట్టి సత్యవ్రతము ఉత్తమలోక హేతువుగా ధర్మశాస్త్రములందు నిరూపింపబడినది. దీని స్వరూపము తెలియుటకు ఈ క్రింది ఉదాహరణము గమనింపదగియుండును. మిత్రుని ఇంటికివెళ్ళి "ఏం చేస్తున్నావు" అని ప్రశ్నింపగా అతడు "ఏం చేయుటలేద"ని సమాధానించినప్పుడు పై సత్యవ్రతదీక్ష ఉంటే భంగపడినట్లే. "నహికశ్చిత్ క్షణమపిజాతు తిష్ఠత్యకర్మకృత్" కూర్చొనుట, నిలబడుట మొదలగు పనులన్నీ పనులే గావున ఏదో ఒక పని చేయకుండగ ఉండుట కుదురదు. కనుక సత్యవ్రతుడైనవాడు అపనిని గూర్చియే సమాధానింపవలసి యున్నది. ఇక రెండవది- ఇది ఇతరులకు కష్టము కలిగింపనంతవరకు అసత్యదోషమును కలిగింపజేయదు. ముందు జూపిన ఉదాహరణములో నిర్దిష్టలక్ష్యముగల పని ఏమియు చేయుటలేదనే భావము సమాధానములో ప్రకటింపబడినది. కావున ఆ వాక్యము అనృతదోషమును కలిగింపదు. సత్యవ్రతదీక్ష లేదు గావున భంగపడు ప్రసక్తియు లేదు. ప్రకృతమున విదూషకునివంటి వాడగు నర్మసచివుడు సత్యవ్రతదీక్షితుడుగాడు. నాయికానాయక సమాగమసిద్ధికై తనను సూర్యభక్తునిగా పరిచయము చేసికొనినాడు. మరియొక విశేషము గలదు. వివాహార్థమగు అనృతము దోషజనకము గాదను అభ్యనుజ్ఞాదికూడ గలదు. కావున ఇచ్చట అసత్యవచన శంక లేదు. అంతే గాక శ్లేషద్వారమున స్వవాస్తవరూపమునుకూడ వెల్లడించుట గమనింపదగి యున్నది. శ్రోతలా అర్థమును గ్రహింపకపోవుట అతని దోషము గాదుకదా! శ్లేషద్వారా సత్యకథనములోని పరమార్థము కూడ తేటపడగలదు. అంతేగాక కొద్ది సమయము గడచిన వెంటనే అతని వాస్తవరూపమును వారుగూడ గ్రహింతురు గావున ఆపాటి అసత్యమునుగూడ శంకింపనవసరము గన్పట్టదు.

5. వయోభేదముగల నాయికానాయకుల శృంగారములోని ఔచిత్యము పరిశీలింప వలసియున్నది. వయోభేదము అధికమను మాట లోకవ్యవహారసాపేక్షమగుటయేగాక శారీరక ధర్మసాపేక్షము గూడ. వారి శారీరక పరిస్థితులను గమనించుటకు వారి జీవనము ఆయువు- మొదలగువానిని సమీక్షింపదగును. అట్లే శాస్త్రదృష్టితో గూడ విశేషించుట యుక్తము. ఈనాటికాలమున నలభైవత్సరముల వయసు నిండీనంతటనే చాలమంది వ్యక్తులలో వార్ధకలక్షణములు పొడసూపుచున్నవి. ప్రాచీనమున అట్లుగాదు. కారణమేమనగా ఆనాటి వయోబల వృత్తులు భిన్నములు. పాండవులకాలమున అర్జునుని చేతిలో ఓడిన ద్రుపదుడు అర్జునునికొరకు ద్రౌపదిని అయోనిజగా బడసినాడు. అనగా ద్రౌపది పుట్టుకకు పూర్వమే అర్జునుడు మహాపరాక్రమవంతుడైనాడు. ప్రకృతగాథయందు గూడ వయోభేదమట్టిదే. ఇట్లు చెప్పుట దృష్టాంత ప్రదర్శనమే అగును. ఆనాటి బలవయోవృత్తులను సమీక్షింతము-మహాభారత యుద్ధమున భీముడు వేగవశ ఎగిరి శత్రువుల రథముపైకెక్కి యుద్ధము చేసినట్లుగలదు. ఆనాటికి భీముని వయస్సు ఇంచుమించుగా 88. అర్జునుని వయస్సు 87 ఆనాటికివారు యువకులుగా భీష్మద్రోణాదులచే పేర్కొనబడినారు. పాండవులకాలము ద్వాపర యుగాంతము ఆనాటి మానవ వయస్సు 125కి తగ్గలేదు. ఆకాలమునకే భీష్మాదుల వయస్సు వీరి కంటె చాలఅధికము. వారి బలాదులు అట్టివే. శంతనుని భార్యయగు సత్యవతి ఈ ఉపరిచర వసువు పుత్రికయే. వారి వయఃప్రమాణము బలప్రమాణము దీనిని బట్టి యూహింపదగును. అంతటి సుదీర్ఘజీవనులగువీరికి దంపతులమధ్య 21 సంవత్సరముల వయోభేదము పరిగణనీయముగునో? ధర్మశాస్త్రదృష్టిలో "త్రింశద్వర్షో వహేత్కన్యాం హృద్యాం ద్వాదశవార్షికమ్।

త్ర్యష్టవర్షో ఽష్టవర్షాం వా ధర్మే సీదతి సత్వరః' 9-94- మనుస్మృతి, 30 వత్సరముల వరుడు 12 ఏండ్ల కన్యను. 24 ఏండ్లవాడు 8 ఏండ్ల కన్యను వివాహము చేసికొనవలెనని గలదు. మొదటి పక్షమున 18 ఏండ్లు రెండవ పక్షమున 16 ఏండ్లు వయోభేదము శాస్త్రసమ్మతమైనది. పై స్మృతి వచనవ్యాఖ్యలో వరుని వయస్సులో 3వ భాగము వధువునకుండుట యుక్తమని గలదు. 'త్రింశద్వర్షః పుమాన్ ద్వాదశవయస్కాం మనోహారిణీం కన్యాముద్వహేత్। చతుర్వింశతివర్షో వాష్టవర్షాం, గార్హస్థ్యధర్మోపపాదనం ప్రతి త్వరావాన్। ఏతచ్చ యోగ్యకాల ప్రదర్శనపరం, న తు నియమార్థం. ప్రాయేణైతావతా కాలేన గృహీతవేదో భవతి, త్రిభాగవయస్కా చ కన్యా వోఢా యోగ్యేతి' అని మన్వర్థముక్తావలీవచనము. కావున ఆనాటి వయోవృద్ధుల దృష్టిలో గిరిజాపశుపతుల వయోభేదము ఔచితీభంగకముగా తేరదు.

ఇందు మరొక విషయము గమనింపదగియున్నది. యాగ సంరక్షణార్థమై వచ్చిన విశ్వామిత్రునితో దశరథుడు 12 సంవత్సరముల వయస్సు గలిగిన రాముని గూర్చి 'ఊనషోడశవర్షో మే రామో రాజీవలోచనః' అనగా మా రాముడు 16 వత్సరముల లోపువాడు అని అట్లు చెప్పుటలో తాత్పర్యము 16 వత్సరములు వచ్చినగాని యుద్ధమున కర్హుడుగాడు. అట్లే "ప్రాప్తే తు షోడశే వర్షే పుత్రం మిత్రవదాచరేత్" ఇత్యాదివచనములు గూడ పై అర్థమును బలపరచును కావున 20 వత్సరములలోపు అనగా 17 నుండి గూడ కోలాహల శాసనసమయమున వసురాజు వయస్సు నూహింపవచ్చును. అట్లైనను స్మృతిసమ్మతమగు 18 వత్సరముల భేదము సరిపడును. ఈ సమన్వయంగము శాస్త్ర దృష్టిలో ఆనాటివారికి సమాధానము చెప్పుటకే చూపబడినది గాని ఆనాటి భారతచరిత్రలు చూడగా చాలా వయోభేదము సంభవించినట్లు తోచును. కావున ఆనాటి దేశకాల పరిస్థితులతో జూచి ఆనాటి వివాహములలోని ఔచిత్యానౌచిత్యములను పరిశీలించుట మాత్రము యుక్తముగాదు. సరే ప్రకృతమునకు వచ్చెదము.

(6) ఈతిభంగ విషయములు పరిశీలింపవలసియున్నవి. మొదట ఉదాహరణము. "అవటం - చినది సమాన్న రాశిపయి చక్కని చెందొవ జోతి నిల్పుమా' 3-125 అని ముద్రితమైన మాటనిజము ఇచట 'చిక్కని చెందొవ' అని గాని 'చెందొవ జోతిని చక్కనిల్పు' అని గాని యుండుట యుక్తము. "చక్కని చెందొవ జోతినిల్పు" = చక్కనైన యుజ్జ్వలమైన ప్రత్యేకము జ్యోతియునిచి' అని వ్యాఖ్యానము గలదు. పై 'చక్కని' శబ్దముకంటె 'చిక్కని' శబ్దము ఇక్కడ సమంజసముగు అర్థము నిచ్చును. చక్కని పదము సామాన్యార్థకము చిక్కని పదము విశేషార్థకము. చిక్కని అనుపదమున్నచో చెందొవ యొక్క స్నిగ్ధత ప్రకటితమగును స్నిగ్ధత ప్రకటితమగును. స్నిగ్ధమైనప్పుడే చెందొవ జ్యోతి యనుట జరుగును. దీనిని వ్యాఖ్యాతలు పరిష్కర్తలు గూడ గమనించినట్లు తోచదు లేదా 'చెందొవ జోతిని చక్కనిల్పు' అనుట యుక్తతరము. చక్కగా నిలిపినగాని చెందొవ జోతివలె గన్పట్టదు. నిలిచియున్న చెందొవయే జ్యోతిగా గన్పట్టగలదు. పాఠమును పూర్వులని అనలేము గాని వసుచరిత్రవంటి గ్రంథమును రచించిన గ్రంథకర్త శక్తిని ఊహించినచో ఇది వ్రాయసకాండ్రయొక్కయో ముద్రాపకుల యొక్కయో ప్రమాదమునక తీరదు. ఇక రెండవది. 'అష్ఠానివార్య మహైశ్వర్యకలాప్రభువర్య గృహాపాహ్యాభ్యుదయంబునన్' 5-111 ఇచ్చట గూడ 'అనివార్య = అడ్డములేని' అని వ్యాఖ్యానము. ఇంతకంటె 'అనివాచ్య = నిందింపదగని' అను పాఠము యుక్తముగా గన్పట్టును. వాచ్యము = నింద్యము 'ని' అను ఉపసర్గమునకు కామము, నిక్షేపము, నివారణము, నిమగ్నము, ఇత్యాదులందలి యర్థకము. నివృత్తి ఇత్యాదులందు వ్యతిరేకార్థకము ఇచ్చట అతిశయార్థకముగ స్వీకరింపవలెను ప్రకృతపాఠమునకు గూడ "అనివార్య' అనుచోట అతిశయార్థకమే. అడ్డులేని మహైశ్వర్యము అనుటకంటె అనింద్యమగు మహైశ్వర్యము అనుట సమంజసము. కావున 'అష్టానివాచ్యమహైశ్వర్య' అనుపాఠమే యుక్తము' ఇదియు అని వాచ్యపదముకంటె అనివార్యపదము ప్రసిద్ధమైయుండుటచే వ్రాయసకాండ్రభ్రాంతి మూలముగానే యూహింపబడుచున్నది. ఇక మూడవది. 'చిలిపోసింది వాసికమగు చెంద్రిక వన్నియ మేలుకట్టునన్' 6-74 ఇచ్చట 'చెంద్రికవన్నియ = చంద్రకాంతిరంగుగల' అని వ్యాఖ్యానము. చంద్రికాంతి వాచకముగ పదము అత్యవిశిష్టమే. ఎక్కడి విశిష్టమై నిఘంటువు అందు గూడ గన్పట్టలేదు కాని 'చెంద్రిక' అను ఎర్ర విశిష్టపదము చాల కావ్యములందు ప్రయుక్తము.' చెంద్రికవన్నె = చెంగావి' అని ఆంధ్రపదకోశము. 'చెంద్రిక = కుసుంభవర్ణము' అని సూర్యరాయాంధ్ర నిఘంటువు. 'జిలుగుల కెంపు కోక దోడలు చెంద్రిక పావడయాటపై తడిసెన్' అని మనుచరిత్ర-5 68, 'చెంద్రిక పావడన్ - జిలుగుమాలంపై' అని దశావతారచరిత్ర 1-71, 'చెంద్రిక పెట్టియందు వయిం చెంద్రికవన్నియ పాలు కట్టు . అని విజయవిలాసము-

శ్లో.131 ఈవిధముగా యతిస్థానములందు చెంద్రిక పదము భిన్న భిన్నార్థములలో గూడ సూ. ని. లో వాడబడినదిగూడ, కాని చంద్రకాంతి సామార్థము లేదు కావున 'సిందూరవర్గముగల' అని అర్థము వ్రాయకుండుట వ్యాఖ్యాన దోషముగాని చెంద్రిక పదము దుష్టముగాదు. తెల్లనిచాందినీపై బంగరు ప్రాకపనికంటె సిందూరవర్ణపు చాందినీపై బంగరు ప్రాకపని శోభించుట గూడ స్పష్టము. ఇచ్చట ఒక్క విషయము గమనింపదగి యున్నది. ప్రాచీన కావ్యకర్తలలో ఇట్టి యతి భంగములు గన్పట్టవు. మూడు గ్రంథములను రచించిన రామరాజభూషణుని విషయమున గూడ యతిభంగము లూహింప మనస్సు సాహసించుట లేదు. వ్రాయసకాండ్ర వ్రాతలలోని అస్పష్టతయో, పరిష్కర్తల అలసతయో వానికి కారణము అనక తీరదు. పై మొదటి రెండుయతి భంగముల విషయములలో పరిష్కరణములు ఊహాకల్పితములే గాని ప్రాచీన హస్తలిఖిత ప్రతులు చూచినవి గావు. అయినను ఈయతిభంగములు రామరాజభూషణుని వని అంగీకరింప లేకున్నాను. కాని విషయములో వ్రాతప్రతుల పరిశీలనము యుక్తము. అంగీకరింపకుండుటకు కారణము ప్రాచీన కవులపైగల విశ్వాసము, ప్రాచీనుల కాధునికులకంటె శ్రద్ధ అధికము. కాని ఈ విషయములు వ్యాఖ్యాతల - పరిష్కర్తల దృష్టిలో పడకుండుట శోచనీయము. పునః ప్రకృతమున కువత్తము.

7) ప్రతిపద్యశ్లేషము-అప్రకృత శ్లేష రస భంజకము కాదా? అనునది చక్కని ప్రశ్న. ద్వ్యర్థి కావ్యములలో రసానుభూతి పాఠకుని అసామర్థ్యము వలననే భంగపడును. శబ్ద-అర్థపరిజ్ఞానము చాలినంత లేనివానికి ప్రాకరణికార్థాన్వేషణములో దనే కాలము ముగియును. ద్వ్యర్థికావ్యము కే ష్టము. సకృదుచ్చరితమైన అనేక కావ్యములలో అన్వయించుటయే ఇచ్చటి కష్టము వెను వెంటనే ప్రాకరణికార్థమును గ్రహింపలేమి పాఠకుని అసామర్థ్య మగును. కావున రసానుభూతి కుంటుపడును. ప్రకృత కావ్యమున శ్లేష కావ్యమంతట అనుసరింపబడుట ఒక విశేషమును సూచించును. కావ్యమందు కొందిచోటుల తప్ప అప్రకృత శ్లేషమే అధికము. ఆ అప్రకృత శ్లేషార్థమును ప్రకరణము పరిహరించుటచే ప్రకృతార్థ స్ఫూర్తి గలిగి రసాస్వాదము గలుగకలేకయుండును. b) ఇందుగల ప్రకృత శ్లేషలలో గూడ అనుస్యూతముగ నున్నవి రెండుఘట్టములు. శుక్తిమతీ కోలాహల సమాగమము ఒకటి. నర్మసచివుని పలుకులలో వాసు వసురాజు మంత్రిగను రెండర్థములు. రెండవది మొదటినుండి చివరివరకు అనేకార్థ శ్లేషను ప్రయోగించుట ఈ రెండుఘట్టములను పట్టి మాపుటకే అనియే భావించినాను. ఇందు మొదటిది నదీపర్వత సమాగమముచే సంతతి గలుగుట హాస్యాస్పదము గనుక కావున శ్లేషచే నదీపర్వతముల యందు నాయిక నాయకస్ఫూర్తిని గలిగించి చారుదేవత్వమును జడరూపమును గూడ ప్రకృతోపయోగిగా వర్ణించి ఔచిత్యమును పోషించినాడు కవి. తద్వారా రసస్ఫూర్తి కలిగినను మానినను అనుచితాద్భుతమును వారించిన వాడయ్యెను ఇక రెండవది నర్మసచివుని పలుకులు. ఇందు వివాహోద్దాన్యత కథనము దోషజనకము గాకుండుట పూర్వనిర్ణీతమే. అయ్యెను శ్లేషముఖమున సత్య-కథనము సత్యమను ధర్మముపై కవికిగల శ్రద్ధ, లేక సత్య ధర్మమును వ్యంజనచే ప్రకటించుట ప్రతీతములుగా గలవు. ఇచ్చట ఒక రహస్యముగలదు. నరసభూపాలీయమున 'అనుమత్ప్రాదంబు సాహిత్యాం... కాదు'దని భట్టుమూర్తి వసుచరిత్ర కారిక వ్యంగ్రసలో వ్యాఖ్యానముల యందు శ్రీరామచంద్రచరణారవింద శరణ పవన నందన సమాసాదిత 'పాండిత్యుడైనాడు రామరాజభూషణుడే. శ్రీరాముడు ధర్మస్వరూపుడు' 'రామో విగ్రహవాన్ ధర్మః' అనినాడు మారీచుడు.

అట్టి రామచంద్రునిపై పవనసుతుని ద్వారా భక్తిని గాంచిన రామరాజభూషణుడు దశరథుని వాక్యమును సత్యము గావించుటకై రాజ్యత్యాగమును అరణ్యవాసమును గూడ అంగీకరించిన రామచంద్రుని సత్యదీక్షను మనమున భావించి వివాహవిషయమున అన్నతీకథనమునకు అభ్యనుజ్ఞ యున్నను కేవలము సత్యమును పలుకక శ్లేషముఖమున సత్యమును గూడ పలికించుట ధర్మములలో సత్యమునకుగల వైశిష్ట్యమును వ్యంజనాముఖమున ప్రతిపాదించుటయే. ఇంతటి దీక్షతో ధర్మమును చూపిన ఈ కావ్యము ధర్మప్రతిపాదకము కాదనుటయు సాహసమే. కావున ప్రకృతశ్లేష నుపయోగించిన ఈ రెండుఘట్టములలో ఒకటి రసపోషకము- రెండవది సత్యధర్మ ప్రతిపాదన ప్రయుక్తమైనవి. ఇట్టి ప్రయోజనములను సాధించుటకే కవి శ్లేష నుపయోగించినాడని చెప్పుట అతిశయోక్తి గాదనియే నా తలంపు. ఈవిషయములో అలంకార తత్త్వజ్ఞులగు పండితులు విభేదింపరనియే భావించుచున్నాను. సరే! ఈతీరుగ పూర్వోక్తము లగు దోషము లన్నియు ఆభాసములేయైనవి దోషములు గాలేదు. కావున వసుచరిత్ర నిర్దుష్టము. ధార్మికాలంకారిక దృష్టులలో మహాకావ్యము- ఉత్తమ కావ్యము అనుటలో సంశయింప బనిలేదు. అట్టి కావ్యమును-ప్రాచీన భక్తకవులలోనే నూతనత్వమును చూపినవాడు కల్పనచేసి రచించిన రామరాజభూషణుడు ధన్యుడు.

(సశేషం)

మనుచరిత్ర పునశ్చరణం – 7

వరూధినికి మానసికచికిత్స

— డాక్టర్ మిరియాల రామకృష్ణ

ప్రకృతి, పరిసరాలూ మనమీద ప్రత్యేకంగా పనిగట్టుకుని దండెత్తుతాయా? అవి వాటి స్వభావాన్ని అనుసరించి వర్తిస్తుంటాయి. మన స్వభావానికి అవి ఎప్పుడైనా సరిపడకపోతే, ఆ తప్పు మన స్వభావానిదే కానీ పరిసరాలదీ ప్రకృతిదీ కాదు.

కామవాంఛ విఫలమైనపుడు, వరూధినికి ప్రకృతి, పరిసరాలూ వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు కనిపించింది. అది ఆమె భ్రమ. ఆ భ్రమలోనే ఆమె ప్రకృతిని నిందించింది. వెన్నెలనీ చల్లగాలినీ తిట్టిపోసింది.

ఈ కామక్రోధాలకు చివరి కామె లొంగిపోయింది. కనుక ఆమె స్పృహనీ జ్ఞానాన్నీ కోల్పోయింది. ఆమెకు ఆత్మవిశ్వాసం లోపించింది. ఇంద్రియాలన్నీ చైతన్యాన్ని కోల్పోయాయి. మాటలేదు చేష్టలేదు. దీన్నే కవి మూర్ఛగా వర్ణించాడు.[1] చెలికత్తెలు బెంబేలుపడిపోయారు.

ఆమెకు వెంటనే ఉపశమనం (Treatment) చేయడానికి ప్రయత్నించారు చెలికత్తెలందరూ. ఆ ఉపశమన క్రియల కన్నింటికీ ప్రకృతీ, పరిసరాలూ మాత్రమే వారికి సాధన సామగ్రిని అందించాయి. దీన్ని ప్రకృతి వైద్యం (Nature treatment) అనక తప్పదు. కలువపువ్వులూ చందనగంధమూ తామరతూళ్ళూ ఆమె అవయవాలనిండా చెలికత్తెలు పరిచారు, పులిమారు, కప్పారు. ఈ విధమయిన వైద్యాన్ని ప్రబంధాల్లో 'శిశిరోపచారాలు' అనడం మామూలు.

ఆ ఉపచారాలవల్ల ఆమె తేరుకుంది. అప్పటికే తెల్లారిపోయింది. అంటే ప్రకృతీ పరిసరాలూ కూడా మరో దశలోకి వచ్చాయి. నిజానికి వరూధిని రోగం శారీరకంగా వచ్చింది మాత్రమే కాదు. దానికి మూలం మానసికరోగం. దీనికి మానసిక చికిత్స (Psycho Therapy) అవసరం. మనస్సు ఏ మందులకూ లొంగదు. మనస్సు లొంగేది మాటలకే. కాబట్టి మానసిక చికిత్సఅంతా మాటలతో చేయడానికి వీలయిందే.

మనస్సు దెబ్బతినడానికి ముఖ్య కారణం ఆత్మవిశ్వాసం (Self realisation) కోల్పోవడమే. తాననుకున్నది జరగకపోయినపుడు మనస్సు క్షోభిస్తుంది. మానసికమైన క్షోభకు నిజానికి ఆత్మ చికిత్స (Soul treatment) అవసరం. దాన్ని ఎవరికి వారే చేసుకోవాలి. మనస్సుని బుద్ధిద్వారా కొంత అదుపులోకి తేవచ్చును. కానీ బుద్ధికి అటువంటి లక్షణం లేనప్పుడు ప్రయోజనం లేదు. బుద్ధి ఒక ద్వారంలాంటిదైతే, ఆ ద్వారం మూసుకునిపోయి ఉన్నప్పుడు ఆత్మలోకి ప్రవేశించడమే దుర్లభం. కనుక మానసిక చికిత్సకు ప్రత్యామ్నాయమార్గం (Alternate way) సమయోచిత వాక్యాలతో ఓదార్చడం. దీనివల్ల ఆత్మవిశ్వాసం పునరుద్ధరణం పొందకపోయినా, తాత్కాలిక మనోజాడ్యం నుంచి విముక్తి కల్గుతుంది.

ఈ సమయోచితవాక్యసరణిని పెద్దనగారు చెలికత్తెల మాటల్లో పలికించారు.[2]

“నిన్ను బాధించిన చంద్రుడింక అస్తమించాడులే; వాడూ నీ వాడిపోయిన మోములాగే ఉన్నాడు. నిన్ను వాడిపోయేలా చేసి వాడూ చివరికి వాడిపోయాడు”[3] అన్నారు. మొదట చెలికత్తెలు అందరూ అన్నమాట కాదిది. చెలికత్తెలలో ఒకరిచేత కవి ఇలా అనిపించాడు. ఇందుకు నాటకీయదృష్టి (Dramatic vision) కారణం. ఈ మాటలు ధ్వనించేలాగా పెద్దనగారు చెప్పించిన మాటలు రమణీయాలు. వాటిని పరిశీలించవలసే ఉంటుంది పాఠకులు.

చంద్రాస్తమయమై పోగానే, లేదా అవుతూండగానే, తూర్పున వేగుజుక్క (Morning star) కనిపించింది. ఆ చెలికత్తె వరూధినికి వేగుజుక్కను చూపిస్తూ రకరకాల ఊహల్ని గుప్పించింది. ఈ ఊహలన్నీ వరూధినిని వక్తావ్యక్తంలోకి (Subconscious state of mind) తీసుకుపోవడానికి దోహదం చేస్తాయి.[4]

మనస్సు వ్యక్తదశలో (Conscious state) ఉన్నప్పుడు బాధలు మనస్సును మలువుగా బాధిస్తాయి. దాన్ని వ్యక్తావ్యక్తదశలోకి మళ్ళించగలిగితే, బాధలు చల్లారుతూఉంటాయి ఊహలూ, కల్పనలూ సమృద్ధిగా ఉన్న కవిత్వం మనస్సుని వ్యక్తావ్యక్తంలోకి తీసుకుపోగల్గడానికి సమర్థత కలిగిఉంటుంది కవిత్వం మనిషిని వ్యక్తావ్యక్తమనస్కుడ్ని చేయగల్గితే 'పద్యఃపరనిర్వృతి' కలుగుతూ ఉంటుంది. దీన్నే మనం రసస్థితి అంటున్నాం. ఈ దృష్టితో పెద్దనగారి వేగుజాక్కు వర్ణనను చూస్తే మనకు సంతృప్తి నిస్తుంది

అవిగో కోళ్ళు కూస్తున్నాయి చూడూ అన్నారు తరువాత చెలికత్తెలు [5] కోడి కూతలోని త్రిభంగి ధ్వనిని పెద్దనగారు అర్థ కామ ధర్మాలకు (మూడూ పురుషార్థాలే) సంకేతాలుగా వర్ణించడం గమనించదగిన విశేషం ఈ మూడింటినీ వర్గత్రయం అంటారు వర్గత్రయానికి "ఉచ్చరిత శబ్దజ్ఞానం" (Phonetic knowledge) మూలం అనడం జ్ఞాన రహస్యం తెలిసి అనడమే ఉచ్చారణ మూడు రకాలుగా ఉంటుంది. మొదటిది హ్రస్వఉచ్చారణ రెండోది దీర్ఘఉచ్చారణ మూడవది ప్లుతఉచ్చారణ. కోడి కూతలో కొక్కొరోకో అనే ధ్వని ఉంటుంది. అందులో మూడురకాల ఉచ్చారణలూ ఉంటాయి

"చూడు సూర్యోదయ మయింది' అన్నారు తరవాత చెలికత్తెలు. చిన్న మూర్ఖుడస్తమించాడు అతను తన కాంతుల నన్నింటినీ తీసుకుపోతూఉంటే వాటిలో కొన్నింటిని దీపాలు అపహరించాయి ఇతరుల సొమ్ము నపహరించినపుడు దాన్ని దాచుకోవలసివస్తుంది పైకి చూపించడానికి వీలుండదు. సూర్యుడు మళ్ళీ రాగానే, దీపాలు ఈ దొంగసొమ్మయిన కాంతుల్ని ఎక్కడ దాచుకుంటాయి? ఈరహస్యాన్ని హృదయరంజకంగా చెప్పారు పెద్దనగారు దాన్ని పాఠకులు చదివి ఆనందించడమే బాగుంటుంది [6]

'చూడు నీ వీణ ఇంకా నాటరాగంలోనే కూచుంది ప్రభాతమయిపోయింది కనుక ఇప్పుడు దేశాక్షిరాగాన్ని వీణమీద పలికించు అంటారు చెలికత్తెలు వరూథినితో ఇక్కడ పాఠకులూహించుకోవలసిన అంశాలెన్నో ఉన్నాయి.[7]

"చూడు నీ పెంపుడు చిలకలూ పెంపుడు గోరువంకలూ ఇప్పుడు అడవి పక్షుల కూతలనే అనుకరిస్తున్నాయి" అంటారు చెలికత్తెలు వరూథినితో ఇందులోని - 'ధ్వని' సంతటినీ పాఠకులు ఊహించుకుంటేనే రమ్యంగా ఉంటుంది [8] అయితే ఆ ఊహకు ఆలంబనమెంతో కవి మనకందించాడు.

"చూడు అటు చంద్రబింబం ఇటు సూర్యబింబం ఒకేమారు కనిపిస్తున్నాయి, ఒకటి అస్తమిస్తోంది ఇంకోటి ఉదయిస్తోంది" అన్నారు చెలికత్తెలు వరూథిని నయనేంద్రియానికి పని కల్పిస్తూ.[9] ఈ సామాన్యాంశాన్ని ఎలా ప్రబంధీకరించడో (Descripting in a superior way) చూడాల్సిందే.

"చూడు సూర్యోదయం కాగానే, ఆ కిరణాల తాకిడివల్ల పద్మాలు కొద్దిగా వికసించాయి. ఆ పద్మాల్లో దాక్కున్న తుమ్మెదలు ఇవతలికి వచ్చి ఝంకారం చేస్తున్నాయి" అన్నారు చెలికత్తెలు వరూథిని శ్రవణేంద్రియానికి పని కల్పిస్తూ.[10] ఈ సామాన్య దృశ్యాన్ని పెద్దన అసామాన్యంగా ఒక ఉపమానం సాయంతో వివరించాడు పాఠకులు దాన్ని గమనించాల్సిందే. అంతేగాక ప్రస్తుత కథకు ఈవర్ణన ఎంతవరకూ అవసరం (Relevant) అన్నదీ ఆలోచించవలసిందే.

"చూడు సూర్యకిరణాల అగ్నివల్ల తమకెక్కడ హాని కలుగుతుందో అని తుమ్మెదలు కలువల్ని వదిలి ఎలా పారిపోతున్నాయో" అంటారు చెలికత్తెలు. ఈ భావాన్ని పెద్దన చెప్పించిన తీరు ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది పాఠకుల్ని.[11]

"చూడు చక్రవాక దంపతులు చీకటి వల్ల చూపులు కోల్పోయి, తెల్లారనేగా ఒకదాన్నొకటి వెదుక్కుంటున్నాయి" అంటూ చెలికత్తెలు వరూథినికి చూపెడతారు [12] ఇందులోని అంతర్యమేమిటో పాఠకులు గ్రహించాలి.

చెలికత్తెల ఓదార్పులో భాగంగా ఒక కొసమెరుపు కనిపిస్తుంది అది ఉపాయ సూచన ఆ ప్రవరుడు ఏ దివ్యమహత్తూ లేనివాడనీ అతడు అప్రయత్నంగానే లొంగిపోతాడనీ అతడు ఆ వనంలోనే ఎక్కడో దారిలేక తిరుగుతూ ఉంటాడనీ చెబుతారు వరూథినితో చెలికత్తెలు.

"చూడూ మనమిప్పుడతన్ని వెదుక్కుంటూ అలా ఉద్యానవనంలోకి వెళ్ళొద్దాం రా' అంటారు. ఆమెకు మానసిక చికిత్స చేయడంలో ఇది చివరి ప్రయత్నం [13]

అధ్యయన సూచికలు

1. 'అని పల్కి యక్కలికంత కంతు కేళీ చు తాపంబు పెల్లిన మాగ్ఫల్గున' (52వచనం)

2. 58 పద్యం నుంచి ఈ వాక్యరచన మొదలయింది.

3. 'పాటునసేయమిన్ గురులు పైబడి శీర్ణపటీరపంకలాలాటిక పై దరస్మిత విలాసపు చంద్రికాంతి వాడుటన్ చేటడగింగి విన్నదనీ చెంగటవాయున మౌని చంద్రుడో పాటలగంధి వాతెరను భానురుచిన్ తన కందు వీడగన్' (58వ)

4 తారిపోతున్న చంద్రుడి సేనాధిపతిలాగా, సూర్యుడి జెండామీది అద్దంలాగా కాలాన్ని సూచించడానికి ఊదే వాడి శంఖంలాగా సూర్యుడధిరోహించడానికి సిద్ధంగా నిలబడ్డ రాజహంసలాగా చుక్కలు సూర్యుడికి భయపడి పారిపోతూంటే దారిచూపించేవాడిలాగా వేగుజుక్క వచ్చిందని ప్రబంధపరమైన ఊహలతో పెద్దనగారు వర్ణించడంలో అనాటి రాజకీయ పరిస్థితుల ప్రభావం నుంచి తప్పించుకోలేక పోయారంటే అదేమీ లోపమని కాదు. రాజు, శత్రువు, సేనాధిపతి, వాహనం, పలసపోవడం, దండెత్తడం వంటి వన్నీ అనాటి రాజకీయ వాతావరణం లోనివే. (చూ. 54 సీసపద్యం)

5. హిమగిరిపైకూడా కోర్కెలున్నాయూ అక్కడివాళ్లు వనితాపేక్షలకోసం, పండితులు యజ్ఞారంభాలకోసం ప్రొద్దున్నే లేచేవారట! అర్థ కామ ధర్మాలని పరస్పరాశ్రయం (ధర్మార్థ కామాలన అంటారు) గమనించదగిన విశేషం. (చూ. 55 మత్తేభం)

6. ఆ వొంగినించిన తెలుపుల్ని దీపాలు 'రతిశ్రాంతాంగనా నేత్రశోణాంశుల్లో' కాటుకతో తమకు గల సంబంధతల్ల దాచుకుంటున్నాయి. ఈ పద్యంలో దీపాలు చేస్తున్నది దొంగపని అనడం పెద్దన చేయదలచిన అధిక్షేపం కథలో ఏవిధంగా అన్వయిస్తుందో ఊహించడం సులంకే. ప్రవరుడు వెళ్ళిపోతే, ఆవేశాన్ని సంగ్రహించలేకున్నాడు మరో మాయావి, వాడు దీపం లాంటివాడే కాని సూర్యుడిలాంటి వాడు కాదు.

7. ద్వితీయాశ్వాసం 27 వ పద్యంలో వరూధిని వీణావాదనాన్ని గురించి కవి వర్ణించియున్నాడు. ఆ వీణ వప్పుడామె 'నాట' రాగంలో (అది మధ్యాహ్న రాగం) పలికిస్తూ ప్రవరుణ్ని చూడటం జరిగింది. ఆయా స్వర స్థానాలవలాగే వదిలేసి ప్రవరుడి వ్యామోహంలో పడిపోయిందామె. ప్రవరుడివల్ల ఆమె తిరస్కృతి అయిన తరువాత ఎంతో కథ జరిగింది ఇప్పుడు మనం తృతీయాశ్వాసంలో 57వ పద్యంలోకి వచ్చాం. ఇక్కడ ఆమెను గురించి గుర్తుచేయడం కవిలోని భూతవర్తమాన సంధానజ గుణానికి (linking the past and present with relevance is the gretest quality of a good poet) నిదర్శనం. చెలికత్తె మాటల్లో ఆ వీణావాదన ప్రస్తావన వస్తుంది. వరూధిని కరాగ్రము ఎంత గొప్పదంటే ఆ మెట వీణారాగజ్ఞాన సమగ్రము ఉండడం ప్రాతః కాలానికి తగిన దేశాక్షి రాగాన్ని పూర్వతలపించిదిగా చెలికత్తె వరూధినికి గుర్తుచేస్తుందిక్కడ. చూ. 57 శార్దూలం

8. వరూధిని అభిరుచులు చిత్రమైనవి. ఆమె చిలకలనూ గోరువంకలనూ పంజరాల్లో ఉంచి మాటలు నేర్పుతూ ఉంటుంది. కారణం ఆమె ఒక కలభాషిణి (Sweet voiced woman). కాని ఇప్పుడామె విరహంలో పడిపోవడంవల్ల ఆ పక్షులకు మాటలు నేర్పడంలో ఉత్కంఠ లోల్పోయింది. కాని ఏదో ఒక మాటను అనుకరించడం అలవాటయిపోయిన ఈ పెంపుడు పక్షులు అడవి పక్షుల కూతలనే అనుకరిస్తున్నాయి. ఇది వరూధిని చేస్తున్న అపరాధం. చూ. 58 చంపకమాల.

9. ఈ సామాన్య దృశ్యాన్ని పెద్దనగారు తన లోకజ్ఞానాన్ని వినియోగిస్తూ వర్ణించారు. బ్రహ్మాండాన్ని ఒక గరిడి శాల (an auditorium for practising weight lifting)గా పోల్చారాయన. అందులో వ్యాయామం చేస్తున్నవాడు కాలం (Time) 'కాలపు హొంతకాడు' ఆ కాలమే. అతడు పైకెత్తి సుంద్రంగా భుజాలమీద తిప్పుతున్న దండానికి రెండు ఇనపగుండ్లు (సంగడాలు) ఉన్నాయి - ఇటొకటి అటొకటీను. అలా త్రిప్పడంలో ఒకటి పడమటికి ఒరిగిపోయింది. అదే చంద్రబింబం. మరొకటి తూర్పువన లేచింది. అదీ సూర్యబింబం. ఒక పెద్ద కాన్వాసు మీద చిత్రించిన స్థూలచిత్రమిది ఇలాంటి 'ఇమేజరీ' కవి కల్పనాశక్తిని నిరూపిస్తుంది. అయితే దీని ప్రయోజనం మాత్రం ఒక చిన్న విషయం. ఒక Phenomena ఇది అరుదైన దృశ్యం. చూ.59 మత్తేభం

10. ఈ భావచిత్రం పెద్దనక ప్రకృతి లీలలమీద ఉండే ఉత్సుకత్వాన్ని పట్టి చూపుతుంది. సూర్యుడుదయించగానే అతని కిరణాలు తాకిడికి పద్మం కొద్దికొద్దిగా (gradually) విప్పుకుంటుంది. అలాంటప్పుడు ముందురాత్రి ఆ పద్మపు తెక్కల్లో దాక్కున్న తుమ్మెదలు పైకి పారిపోతూ ఝుంకారం చేస్తాయి. ఆ ఝుంకారం వీణాధ్వని లాగుందట. దీని

మతో నిదర్శనం(Simile) ఇస్తాడు కవి. ఎవడో ఒక క్రూరుడు పక్షిగూడు కదిలిస్తాడు. అప్పుడు పక్షులు కుయ్యో మొర్రో అని కూస్తూ పైకి పోతాయి. కానీ ఆ పక్షులు ఆ గూడు చుట్టుప్రక్కలనుంచి వెళ్ళిపోవు. ఈ చిత్రంద్వారా కవి సాధించదేమిటంటే ప్రస్తుత కథలో ప్రవరుడు వరూధినిని కదిలించినా, ఆమె విరక్తితో తన వీణావాదనాది సాధనలను మానరాదనే సంగతిని. ఆమెలో మనఃపరివర్తన రావడానికి చెలికత్తెలిలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు. చూ. 60 చంపకమాల.

11. ఒక చిన్న ప్రకృతిరహస్యాన్ని పెద్దనగారు ఒక ప్రపంచ భావచిత్రం (universal image) గా సృష్టించారు. లోకంలో ఇళ్ళు కాలిపోతూంటే రైతులు ఆ ఇంట్లో దాచుకున్న ధాన్యాన్ని ముందు బైటికి చేరేసుకునే ప్రయత్నం చేస్తారు. ఇది సహజ ప్రాపంచిక విషయం. దీన్ని ఈ ప్రకృతిరహస్యంలో ఎలా నిబంధించారో చూడండి. తమ యిళ్ళయిన కలువలు కాలిపోతున్నాయనే భ్రమతో తుమ్మెదలు బైటకొస్తూఉంటే వాటి వీపులమీద సహజంగా ఉండే పచ్చని మచ్చ ధాన్యపుబస్తాలాగే ఉందట. అయితే ఈ వర్ణచిత్రం కథకెలా అన్వయిస్తుందని పాఠకులాలోచించాలి. సాధారణంగా ఇవన్నీ పనికిమాలిన వర్ణన అనుకుంటారు. కాదు. వరూధిని తనకు కలిగిన అపాయంనుంచి తన వ్యక్తిత్వ సంపదను కాపాడుకోవడం అవసరమని ఇక్కడ సూచ్యం (indication). చూ. 61 చంపకమాల

12. శారీరక సంయోగాసక్తి కన్నా మించినది ఆత్మీయానురాగమే అనేది ఇక్కడ ముఖ్యంగా సూచింపబడింది. వరూధిని శారీరక సంయోగాసక్తి చూపడం వివేకచిహ్నం కాదు. ఈ పద్యంలోని స్వభావోక్తి(Dipicting Natural Phenomena as it is without any disguise) సంస్కృత పదగుంఫనం లేకుండా తేటతెలుగులో నడుస్తుంది. శిల్పదృష్ట్యా ఇది గమనించాల్సిన విషయం. "విధ చాతురి కూడియుండ్ రతిన్ దంపవు" అనేది ముఖ్య భావం (Key concept). 62 చంపకమాల.

18. 'నీ చందమునందమున్ గనిన జవ్వనిరొవ్వని వ్రతశీలుడే' (చూ. 68 ఉత్పలమాల) "వానికిన్ గాలొక చోట నిల్చునె వగన్ మగుడన్ నిను జూచు నంకనన్" (చూ 64 ఉత్పలమాల).

(తరువాత మళ్ళీ కలుద్దాం).

* * *

మిరియాల రామకృష్ణ
25-6-5/8, జయకృష్ణపురం,
రాజమండ్రి-5.

0—0

వేదుల సూర్యుని జ్ఞానమహస్సు

— డా. టి. బాలసుబ్బయ్య

(గత సంచిక తరువాయి)

అధ్యాం అన్నపదాలనూ క్రమంగా, 'కర్మధారణం' అంటే మోక్షసుఖాన్ని ధరించడం అనీ, అగ్ని అంటే అగ్రి- అంటే ఆద్యంతాలు లేనిదైన పరమాత్మ అనీ, అధ్యాం అంటే అద్యం, అంటే ఆదిదైన మాయ అనీ ఉన్న నిర్గుణ విషయాలకు కల్పింపబడ్డ రూపకీకరణలే అని నిరుక్తి గ్రంథాధారంగా వివరించారు.

ఈవిధమైన వేదతత్త్వాన్ని కీర్తించుతున్నవారే వాల్మీకి వ్యాసులు మొదలైన ఋషికవులు. రామాయణ, భారత భాగవతాది గ్రంథాల్లో పరోక్షంగా పరమాత్మ తత్త్వాన్ని అందించే ప్రయత్నమే చేశారుగాని వాల్మీకి వ్యాసులు చరిత్రను అంటే జరిగినకథను చెప్పినవారు కారని శర్మగారి సిద్ధాంతం. ఇందుకై వారు పెక్కు అపరిత్యాజ్యాలైన అంతరంగిక సాక్ష్యాధారాలు చూపారు,

'వేదః ప్రాచేతసాదాసీత్సాక్షాద్రామాయణాత్మనా' అన్నట్లు వాల్మీకి ముఖంగా వేదమే రామాయణరూప ఆత్మగా వెలిసింది. వ్యాసుడు విజ్ఞానసర్వస్వంగా, పంచమవేదంగా భారతాన్ని వెలయింపజేశాడు. తన కృషిలో మిగిలిన కొరత తీర్చుకోవడానికిగాను, పరమాత్మతత్త్వాన్ని పూర్ణంగా లోకంలో పంచడానికిగాను 'నైష్కర్మ్యమప్యచ్యుతభావవర్జితం, న శోభతే జ్ఞానమలం నిరంజనం' అన్నట్లు భక్తివిరహితమైన పరమాత్మ భావన ఆత్మ తోషానుభూతిని కలిగించలేదు అన్న మహాదాశయంతో భాగవతాన్ని సంతరించాడు. మరి ఇంత ఉన్నతాశయంతో రూపుదిద్దుకున్న వ్యాసవాల్మీకుల గ్రంథాల్లో కథాగమనానికి అంతగా అవసరం లేనివీ, బాహ్యార్థంలో దుర్భరమైన అశ్లీల విషయాన్ని చెప్పేవీ, చారిత్రక దృష్టితో కాదుగదా సామాన్య దృష్టితోగూడ అంగీకరించడానికి వీలులేనివీ అయిన విషయాలు, ఉపాఖ్యానాలు అనివార్యమైన విధంగా ఉన్నాయి. రామాయణంలోని అహల్యా జారవృత్తాంతం, భారతంలోని

ద్రౌపదీ వృత్తాంతం, భాగవతంలోని వేన-పృథుచక్రవర్తుల చరిత్ర, భారద్వాజోత్పత్తి దేవీభాగవతంలోని మహిషాసుర మర్దని కథ తారాచంద్రుల కథ, హయగ్రీవావతార కథలు ఇటువంటి వానిలో కొన్ని. ఇట్టివాని సమన్వయ విషయంలో తీవ్రమైన మానసిక వ్యథను అనుభవించి శ్రీ వేదుల సూర్యనారాయణ శర్మగారు వీనికి వ్యాఖ్యానాలకు ఆధ్యాత్మికమైన అంతరార్థమే శరణ్యమని తేల్చినారు

ఈ ఆలోచనకు మూలకర్తలైన వాల్మీకి వ్యాసులే పెక్కు అవకాశాలు కల్పించారు సాధారణమైన సకలోపమానాలను చెప్పగలిగిన కొన్ని కీలకమైన సందర్భాల్లో ఇచ్ఛికంగా నిర్గుణోపమానాలను చెప్పారు వాల్మీకి వ్యాసులు విషయాన్ని అంతా పరోక్షం చేయడం, ఆయా సందర్భాల్లో వారి వారి ప్రవర్తనలకు(తత్త్వాలకు) అనుగుణమయ్యేటట్లుగా పాత్రల పేర్లు పెట్టి అంతరంగికార్థాన్ని గోపనకు తెర తీశారు. భయుడు, ప్రజ్వరుడు వంటి పురుష నామాలు (పురంజనోపాఖ్యానం-భాగ), శ్రద్ధ, మైత్రి, దయ, తుష్టి, పుష్టి, ఉన్నతి, తితిక్ష, హ్రీ, స్వాహా స్వధా మొన్నగు స్త్రీల నామాలు (దక్షపుత్రికలు-భాగ) అమూర్త విషయాలను మూర్తిమంతం చేయడానికే ఉద్దేశించాయన్న విషయాన్ని చెప్పక చెప్తున్నాయి ఒక వ్యక్తి 26 వేల సంవత్సరాలు రాజ్యంచేయడం (ధృవుడు) ఒకనికి ఒక స్త్రీయందు పదకొండువందల మంది కొడుకులు, నూటపదిమంది బిడ్డలు కలుగటం (పురంజనోపాఖ్యానం) వంటి విషయాలు నమ్మశక్యంకానివి. ఈ సంఖ్య

వెనుక ప్రకృతి తత్త్వాలను అంతరార్థపరంగా ద్యోతకం చేయడమే ప్రధానోద్దేశం ఉన్న విషయం అర్థమౌతుంది

ఇట్లా ఉన్న అంతరార్థాల కల్పనలకు కారణాన్ని ఈవిధంగా సులభంగానే గ్రహించవచ్చు. సమస్త జీవరాశిలో సర్వోత్తమమైన మానవజన్మ ఎత్తినందుకు మానవుడు సాధించాల్సినవి ధర్మార్థకామ మోక్షాలు అన్న చతుర్విధ పురుషార్థాలు. ఇందులో మోక్షం అన్నిటికన్నా శ్రేష్ఠమైంది సమస్త ప్రాపంచిక కర్మవాసనలనుండి, దుఃఖసంభరితమైన జననమరణ పరిభ్రమణ చక్రంనుండి తరించి వీటన్నిటికీ మూలకారణమై అఖండానందదాయకమై శాశ్వతమై సమిష్టిగాను పరమాత్మ చైతన్యంలో వ్యష్టియైన జీవాత్మ లీనం కావడమే మోక్షం. దీన్నే కైవల్యం అంటారు కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలు ఇందుకు సాధనాలు. వీనివల్ల మొదట మానవుడు (జీవుడు) ముముక్షువై ఈ సమస్త చరాచరమైన జడ ప్రకృతిలోని సర్వపదార్థాలను తన జ్ఞాన దృష్టితో పరమాత్మ ఇదికాదు ఇదికాదు అని తీసేస్తూ ఆఖరుకు తనలోనే ఉన్న జీవాత్మనే పరమాత్మ అన్న ఉన్నతస్థితికి ఎదగాలి ఇదే 'అహం బ్రహ్మాస్మి' అన్న మహావాక్యసారం. దీన్నే ఆరోహణా క్రమం అంటారు. ఆ తర్వాత పరిపూర్ణ జ్ఞానంతో అసంగయోగంతో ఈ సృష్టిలోని అనంతవిషయాలన్నిటిలోను పరమాత్మను దర్శించాలి అప్పుడు జీవుడు ఈ ప్రపంచంలో జీవిస్తుండగా కూడా ఎటువంటి ఇచ్ఛాబంధాలు లేకుండా విషయానుభవాన్ని పొందినా వీని వాసనలు లేకుండా ఉంటాడు. దీన్నే జీవన్ముక్తస్థితి అంటారు

(సశేషం)

Editor, Printer and Publisher B Ravikanth at B V & Co Press,
Tyagaraja Nagar, Rajahmundry-533 101